


7వ పేజీలో...

## ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా డ్రైవ్ మోడ్‌లో పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 09, జనవరి 2025 | 16 పేజీలు




## స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా..

# సోలార్ పవర్ ప్లాంట్లు

**270 ఎకరాల స్థలాన్ని గుర్తింపు**

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు తెలిపిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త జనవరి 8

రాష్ట్రంలో మహిళలందరినీ మహాలక్ష్మిలుగా తీర్చిదిద్దేందుకు, వారికి ఆర్థిక సాధికారతను కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాల ద్వారా ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే .ఇందులో భాగంగా రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాలకు సుమారు 1000 మెగావాట్ల సోలార్

2 లో..





## జిల్లాలో దొంగతనాల నివారణకు పటిష్ఠ నిఘా

సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత ఎంతో ముఖ్యం

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

8లో...

## వెలుగులోకి వెంచర్.. అక్రమాలు

**-ముందే హెచ్చరించిన వార్త కథనాలు**

**-అక్రమార్కుల గుండెల్లో పరుగెడుతున్న రైళ్ళు**

**-నిబంధనలను తుంగలో తొక్కిన ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ సస్పెన్షన్**

భువనగిరి, ప్రభాతవార్త :

యాదాద్రి జిల్లాలో రియల్ మాఫియా రెచ్చిపోతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అక్రమాల బాగోతాలపై ఇటీవల వార్త పత్రికలో వరుస కథనాలతో ఉతికి ఆరేసింది. రాజధానికి సమీపంలోనే యాదాద్రి జిల్లా ఉండడంతో రియల్ మాఫియాపై జిల్లాపై కన్నేసి చెరువు, కుంట శిఖం భూములపై అందిన కాడికి కబ్జాలు చేస్తూ దొడ్డి దారిన చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకుని అధికారులు అమ్యామ్యాలు ఇచ్చుకుని రిజిస్ట్రేషన్‌ల పర్వాలను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలపై పక్కా ఆధారాలతో వార్త కథనాలతో అనేక అక్రమాలను వెలుగులోకి తెచ్చింది.

ఫామ్ ల్యాండ్ ముసుగులో కొత్త అవతారమెత్తిన కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు ప్రభుత్వానికి రాయల్టీని ఎగగొట్టడంతో పాటు ప్రజల అవసరాల నిమిత్తం పంచాయతీలకు అప్పగించాల్సిన పది శాతం భూమిని సైతం వదలకుండా దొడ్డిదారిన తహసిల్దార్‌లతో చేతులు కలుపుకుని కుంటాలుగా ధరణి రిజిస్ట్రేషన్‌లో దర్జాగా పట్టాలు మార్పిడి చేసుకున్న సంఘటనలు యాదాద్రి జిల్లాలో కోకొళ్ళలుగా ఉన్నాయి. కాగా ప్రభుత్వ సర్కిలర్ నెంబర్ 2641/టీఎల్‌జీ/111/2020లో జారీ చేసిన నిబంధనలకు విరుద్ధంగా అందిన కాడికి దండుకుంటూ కొంతమంది తహసిల్దార్‌లు కుంటాలుగా పట్టాలు మార్పిడి చేసిన అనతికాలంలోనే తిరిగి అవే భూములను వ్యవసాయేతర







2 లో..

## సంక్రాంతికి.. ప్రత్యేక బస్సులు

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు బస్సు డిపోలు**

**400 ప్రత్యేక బస్సులు నడిపేందుకు అధికారుల నిర్ణయం**

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత బస్సుల్లో రద్దీ పెరిగింది. ముఖ్యంగా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులు రద్దీగా ఉంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో రద్దీ విపరీతంగా పెరిగింది. ప్రయాణికులు నిలబడి ప్రయాణిస్తున్నారు. కొందరు ప్రయాణికులు తప్పని పరిస్థితుల్లో డీలక్స్, గరుడ తదితర బస్సుల్లో ప్రయాణించాల్సి వస్తుంది. రద్దీని గుర్తించిన ప్రభుత్వం అదనపు బస్సులను ఆయా డిపోలకు కేటాయించింది.

రోజురోజుకు అవసరాలు పెరుగుతుండడంతో ప్రయాణించే వారి సంఖ్య కూడా పెరుగుతూ వస్తుంది. ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఉద్దేశంతో బస్సుల్లో మహిళలు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తున్నారు.



2 లో..

## వెలుగులోకి వస్తున్న వెంచర్ అక్రమాలు

(మొదటి పేజీ తరువాయి..)

భూములుగా మార్చుతూ నాలా కన్వర్షన్ చేసిన ఘనులు సైతం జిల్లాలో అనేకమంది ఉన్నారు. ఒకవైపు 10 శాతం భూములను దక్కించుకోవడంతో పాటు మరోవైపు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీని ఎగవేస్తూ సబ్‌రిజిస్ట్రార్‌లను మచ్చిక చేసుకుంటూ అనధికారిక వెంచర్‌లలో అడ్డగోలుగా కొంతమంది సబ్ రిజిస్ట్రార్‌లు దర్జాగా గజాలుగా, ప్లాట్‌లుగా రిజిస్ట్రేషన్ చేసిన అక్రమార్కులు సైతం ఉన్నారని నేరుగా రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీకు ఫిర్యాదులు వెళ్ళిన సంఘటనలు సైతం లేకపోలేదు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని యాదగిరిగుట్టలో ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తున్న పీ.రవి, ఆలేరు మండలం, కొలనుపాక గ్రామంలో అనధికారిక వెంచర్‌లలో డిశంబర్ 29,2020న జారీ చేసిన ప్రభుత్వ సర్క్యులర్ నెంబర్ జీ2/257/2019 నిబంధనలను తుంగలో తొక్కుతూ ఏకంగా 125 ప్లాట్‌లను రిజిస్ట్రేషన్ చేశారని, ఆ శాఖ ఉన్నతాధికారుల విచారణలో బట్టబయలు కావడంతో రాష్ట్ర రిజిస్ట్రేషన్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ మధుసూదన్‌రెడ్డి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. సబ్ రిజిస్ట్రార్‌లు, కొంతమంది తహసిల్దార్‌లు కాసులకు కక్కుర్తి పడి నిబంధనలను తుంగలో తొక్కి ఫామ్‌ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్‌లలో నాలా కన్వర్షన్‌లు ఇస్తూ రెండు చేతులా దోచుకున్నారన్న ఆరోపణలకు ఇదొక నిదర్శనం మాత్రమే. జిల్లా కేంద్రానికి సమీపంలో గల సర్వే 146,147,148,149 సర్వే నెంబర్‌లలో చెరువు శిఖం భూమిని కబ్జా చేస్తూ కొంతమంది రియల్టర్‌లు వెంచర్‌లు కబ్జాల పర్వానికి పాల్పడుతున్నా కళ్లుండి చూడలేని అధికారుల నిర్వాకంపై స్థానిక ప్రజానీకం దుమ్మెత్తి పోస్తున్నారు.

జిల్లాలో ప్రధానంగా యాదగిరిగుట్ట, ఆలేరు, బొమ్మలరామారం, తుర్కపల్లి, మోత్కూరు, ఆత్మకూరు, భూదాన్‌పోచంపల్లి, రామన్నపేట, చౌటుప్పల్ తదితర మండలాల్లో ఫామ్‌ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్‌లను నిర్వహిస్తూ రియల్ మాఫియా అందిన కాడికి ప్రభుత్వ రాయల్టీని ఎగకొడుతూ రెండు చేతులా లాభాలు ఆర్జిస్తూ ప్రజల అవసరాలకు వదిలిపెట్టాల్సిన పది శాతం మాటిగేజీ భూములను సైతం మింగేస్తున్నారు.

ఘనులపై ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి ఏ మేరకు ఆపుతారో వేచి చూడాల్సిందే.

## సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నేపథ్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా రద్దీ మరింత పెరిగే అవకాశం ఉండడంతో ముందస్తుగా ప్రభుత్వము, ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడిపేందుకు నిర్ణయించారు. ఈనెల 11 నుండి 17 వరకు ప్రభుత్వము సంక్రాంతి సెలవులను ప్రకటించింది. వివిధ ప్రాంతాల నుండి స్వగ్రామాలకు చేరుకుంటారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ తమ ప్రాంతాలకు చేరుకునేందుకు బస్సుల్లో ప్రయాణిస్తారు. అంతేకాకుండా సంక్రాంతి పర్వదినానికి తమ స్వగ్రామాలకు, పట్టణాలకు చేరుకునేందుకు బస్సులు అవసరం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్రాంతి పర్వదినాన్ని అత్యంత ఘనంగా జరుపుకుంటారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఉంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారంతా తమ తమ ప్రాంతాలకు చేరుకుంటారు. ఎక్కువ శాతం మంది ఆంధ్రవారు హైదరాబాదులో ఉంటున్న నేపథ్యంలో వారం రోజులపాటు జాతీయ రహదారి 65 వాహనాల రద్దీతో నిండిపోతుంది. వరుస వాహనాలు ప్రయాణిస్తాయి. తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉంటున్న వారంతా తమ తమ ప్రాంతాలకు సంక్రాంతి పర్వదినానికి చేరుకుంటారు. ఈ క్రమంలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఏడు బస్సు డిపోల నుండి 400 బస్సులను సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రత్యేకంగా నడిపేందుకు అధికారులు నిర్ణయించారు. నేటి నుండి ఈనెల 13 వరకు ప్రత్యేక బస్సులు నడుస్తాయి. ఆ తర్వాత తిరిగి 15వ తేదీ నుంచి 20 వరకు ప్రత్యేక బస్సులు నడుపుతారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలను చేర్చేందుకు ఆర్టీసీ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించారు. ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేసిన నేపథ్యంలో చార్జీలు పెంచుతారా అనే విషయమై నేటికి నిర్ణయించలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోదాడ, సూర్యాపేట, మిర్యాలగూడ, నల్గొండ, నార్కెట్పల్లి, దేవరకొండ, యాదగిరిగుట్ట లలో బస్సు డిపోలు ఉన్నాయి. ఈనెల 9న 38 బస్సులు, పదవ తేదీన 110 బస్సులు, ఈనెల 11న 130 బస్సులు, 12న 90 బస్సులు, 13న 32 బస్సులు నడిపేందుకు నిర్ణయించారు. రద్దీ ప్రకారం బస్సుల సంఖ్యను పెంచనున్నారు. హైదరాబాద్ ఎల్బీనగర్ బస్టాండ్ వద్ద జిల్లాకు చెందిన ఇరువురు డిపో మేనేజర్లతో పాటు డిప్యూటీ ఆర్ ఎం స్థాయి అధికారులు సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఇది ఇలా ఉండగా దేవరకొండ డిపో నుండి 57 బస్సులు, కోదాడ డిపో నుండి 30, సూర్యాపేట డిపో నుండి 93, మిర్యాలగూడ డిపో నుండి 70, యాదగిరిగుట్ట డిపో నుండి 64, నార్కెట్ పల్లి డిపో నుండి 20, నల్లగొండ డిపో నుండి 66 బస్సులు మొత్తం 400 ప్రత్యేక బస్సులను సంక్రాంతి పర్వదినం సందర్భంగా నడిపేందుకు అధికారులు నిర్ణయించి ఏర్పాట్లు సిద్ధం చేశారు. నేటి నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు.

# స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు

(మొదటి పేజీ తరువాయి..)

పవర్ విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం గత నవంబర్లో ఇంధన, గ్రామీణాభివృద్ధి శాఖలు ఎంఓయు సైతం చేసుకున్నాయి. ఇందులో భాగంగా ఒక్కో మెగావాట్ కు 4 ఎకరాల చొప్పున ప్రతి జిల్లాలో కనీసం 100 నుండి 150 ఎకరాలకు తగ్గకుండా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఇదివరకే ఆదేశించింది. ఇందులో భాగంగా ఈ విషయమై బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,రాష్ట్ర సీనియర్ అధికారులతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అటవీ,ట్రాన్స్కో, తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాల వారీగా గుర్తించిన భూముల వివరాలు, తీసుకున్న చర్యలపై ఉప ముఖ్యమంత్రి కోరిన సందర్భంలో నల్గొండ జిల్లా వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ జిల్లా వ్యాప్తంగా 11 సైట్లలో 270 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించడం జరిగిందని, ఇదివరకే రెవెన్యూ, ఫారెస్ట్ ఇతర అధికారుల ఉమ్మడి తనిఖీ సైతం పూర్తి చేసినట్లు తెలిపారు. మరోసారి ఆదివారంలోగా తనిఖీ నిర్వహించి ఆ భూములలో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలపై నివేదికను సమర్పిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి లోపు గుర్తించిన భూముల ఉమ్మడి తనిఖీ, మ్యాచింగ్, బ్యాచింగ్ సైతాన్ని పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు . అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం వివిధ రకాల కార్యక్రమాలను చురుకుగా అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగా 1000 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తిని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనివల్ల మహిళలకు ఆర్థికపరమైన సాధికారత లభిస్తుందన్నారు. ఇందుకుగాను అన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్లు తక్షణమే సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు భూమి గుర్తింపుతో పాటు ,ఆర్థికపరమైన చేయూతకు బ్యాంకు అధికారులతో ప్రత్యక్షంగా మాట్లాడాలని, గుర్తించిన భూములలో ఉమ్మడి తనిఖీలు నిర్వహించి ఆ భూములలో పవర్ ప్లాంట్ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

రాష్ట్ర వ్యాప్తంగా నాలుగువేల ఎకరాలకు గాను ఇప్పటివరకు సుమారు 890 ఎకరాలు గుర్తించడం జరిగిందని, తక్షణమే తక్కిన భూములు గుర్తించాలని, ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలను త్వరితగతిన అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని అన్నారు. అటవీ భూములలో విద్యుదీకరణ కష్టం కాబట్టి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే గిరిజనులు పండించుకునేందుకు వీలు కలుగుతుందని అన్నారు. అటవీ గిరిజన సంక్షేమ గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా అటవీ భూముల్లో భూమి అభివృద్ధి, గిరిజనులకు ఆదాయం వచ్చే కార్యక్రమాలను చేపట్టాలని, వీటిని ప్రాధాన్యత క్రమంలో తీసుకొని త్వరితగతన పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు.

అలాగే మహిళా సంఘాల ద్వారా సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు అన్ని జిల్లాల్లో 5 ఎకరాల లోపు స్థలాన్ని గుర్తించాలని ఆయన ఆదేశించారు.

రాష్ట్రస్థాయి నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య ,సీఎం కార్యదర్శి, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ హాజరుకాగా,

జిల్లా నుండి జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్ ఈ వెంకటేశ్వర్లు, రెడ్ కో జిల్లా మేనేజర్ ఎం. పాండురంగారావు తదితరులు హాజరయ్యారు.

## నాసిరకం పనులు.. నిత్యం ప్రమాదాలకు నిలయం..

### చౌటుప్పల్‌లో సర్వీసు రోడ్డులో డ్రైనేజి కాలువ దుస్థితి

**చౌటుప్పల్, జనవరి 8 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీలో జాతీయ రహదారి విస్తరణ సందర్భంగా సర్వీసు రోడ్డులో నూతనంగా నిర్మించిన డ్రైనేజి కాలువ పనులు పూర్తిగా నాసిరకంగా నిర్మించడంతో నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారాయి. కాలువ నిర్మాణం తర్వాత నిత్యం వలిగొండ రోడ్డు సమీపంలోని సాయిబాబా దేవాలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు నిత్యం ఏదో ఒక ప్రాంతంలో చిన్నపాటి వాహనాలు డ్రైనేజి కాలువపైకి వస్తే అందుల్లోనే ఇరుక్కుపోయి రోజంతా ట్రాఫిక్ జామ్ అవుతుంది. కాగా నాసిరకం కాలువ నిర్మాణంతో నిత్యం తాము తీవ్రంగా నష్టపోతున్నామని, పూర్తి స్థాయిలో రోడ్డు విస్తరణ పనులు చేపడితే వాహనాల రద్దీ పెరిగి మరింత ఇబ్బందులు తలెత్తే ప్రమాదం లేకపోలేదని సర్వీసు రోడ్డులోని వ్యాపార, వాణిజ్య సముదాయాల నిర్వాహకులు వాపోతున్నారు. పట్టణంలోని 13వ వార్డులోని బస్తీ దవఖానా, అగ్నిమాపక కేంద్రం, కస్తూరిబా గాంధీ పాఠశాలలకు వెళ్లే రోడ్డులో డ్రైనేజి కాలువ ఎత్తుగా ఏర్పాటు చేయడంతో ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రికి వాహనాలు, అంబులెన్స్, రోగులు వెళ్లకుండా తీవ్ర అంతరాయం కలుగుతుందని, వెంటనే ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రోడ్డును సరి చేయాలని పట్టణ వాసులు, కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా డ్రైనేజి కాలువ నాణ్యతా ప్రమాణాలను పాటించి నిర్మాణం చేపడితే బాగుంటుందని కోరుతున్నారు.

## ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం : ప్రిన్సిపల్ దీపజ్యోషి

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 8 ప్రభాతవార్త**



కతెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో 2025-26 విద్యా సం.రానికి గాను విద్యార్థుల ప్రవేశ పరీక్షలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని, 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులను చేసుకోవాలని నారాయణపురం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ దీపాజోషి అన్నారు. అదే విధంగా 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు సైతం దరఖాస్తులను ఆహ్వానించడం జరిగిందని, అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారికి ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షల్లో హాజరు కావాలనుకునే వారు జనవరి 6 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్‌లో దరకాస్తు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి బోనోఫైడ్, విద్యార్థి పాస్‌ఫోటోలను విధిగా తీసుకువెళ్లాలని సూచించారు.

## వాలీబాల్ టోర్నమెంట్స్‌ను విజయవంతం చేయాలి

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 8 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం మండలంలోని గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని, గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని గుడిమల్కాపురం మాజీ ఎంపి టిసి, వాలీబాల్ టోర్నమెంట్స్ స్పాన్సర్ శివరాత్రి కవిత విద్యాసాగర్ అన్నారు. బుధవారం ఎస్ఎస్‌పిఎల్ సీజన్-2 వాలీబాల్ టోర్నమెంట్స్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు వాలీబాల్ టోర్నమెంట్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి బహుమతిగా రూ.20116లు, ద్వితీయ బహుమతిగా రూ.15016లు, తృతీయ బహుమతిగా రూ.5016లను, మ్యాన్ ఆఫ్ ద సీరీస్‌కు రూ.2016లను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు భిక్షం, ఆర్గనైజర్లు సోమనబోయిన చంద్రశేఖర్, రాచకొండ గిరిబాబు, చిలువేరు శంకర్, కొప్పు రామకృష్ణ, శ్రీను, సందా శ్రీకాంత్, చిలువేరు మహిపాల్ తదితరులున్నారు.

# ఫోన్ల ద్వారా మహిళలను వేధిస్తున్న వ్యక్తి అరెస్ట్

గూగుల్ సెర్చ్ ద్వారా నెంబర్లను సేకరించి వేధింపులు

ఉత్తం పిఏ నంటూ స్థానిక మహిళకు వేధింపులు

**కోదాడ, జనవరి 8, ప్రభాతవార్త:** అభివృద్ధికి ఉపయోగపడవలసిన సాంకేతిక విజ్ఞానం కొద్దిమంది వ్యక్తుల వికృత చేష్టలకు వినియోగింపబడడం దురదృష్ట కరం. గూగుల్ సెర్చ్ ద్వారా ప్రాపంచిక విషయాలన్నింటినో తెలుసుకునే అవకాశం ఉంటుంది కానీ కొద్దిమంది ఆ విజ్ఞానాన్ని సైతం తమ స్వప్రయోజ నాలకు వాడుకోవడం దురదృష్టకరం గూగుల్ సెర్చ్ ద్వారా మహిళల ఫోన్ నెంబర్లను సేకరిస్తూ వారిని మానసిక వేధింపులకు సెక్సువల్ హెరాస్మెంట్లకు గురి చేస్తూ వికృత ఆనందం పొందుతున్న ఒక వ్యక్తి ని కోదాడ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లా తూప్రాన్ మండలం కోనాయపల్లి గ్రామానికి చెందిన పంది యాదగిరి హైదరాబాదులో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ ఆరు నెలల క్రితం గూగుల్ సర్చ్ ద్వారా ఐసిడిఎస్ సూపర్వైజర్ల నెంబర్లను సేకరించి వారికి ఫోన్లు చేస్తూ వారి సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరిస్తానని వారి వద్ద డబ్బులు వసూలు చేస్తూ, ఇవ్వని వారిని మానసికంగా వేధిస్తూ ఉండేవాడని తెలిపారు ఇందులో భాగంగా కోదాడకు చెందిన ఒక ఐసిడిఎస్ సూపర్వైజర్ కు ఫోన్ చేసి తాను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పిఎ నరేష్ రెడ్డిని అని చెబుతూ సమస్యల గురించి అడుగుతూ లైంగిక వేధింపులకు గురి చేశాడని తెలిపారు. అదేవిధంగా హుజూర్నగర్, మేళ్లచెరువు, నూతనకల్, నేరేడుచర్ల ,పరిగి పోలీస్స్టేషన్ల పరిధులలో ఇదేవిధంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ సూపర్వైజర్ లను వేధించిన కేసులు ఆయా స్టేషన్లో నమోదు అయినట్లు తెలిపారు బుధవారం ఉదయం సదరు నిందితుడు బస్సులో విజయవాడకు వెళుతున్నాడన్న విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణ సీఐ రాము ఆధ్వర్యంలో ఎస్సై రంజిత్ రెడ్డి సిబ్బందితో వెళ్లి నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా తన నేరాలను అంగీకరించినట్లు ఆయన తెలిపారు నిందితుడి వద్ద నుండి ఒక మొబైల్ ఫోను స్వాధీనం చేసుకొని ఏడు క్రిమినల్ కేసులను నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*మద్దిరాల/ జనవరి 8: ప్రభాతవార్త :*



పాలేరు వాగు నుండి ప్రభుత్వ అనుమతు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకున్నట్లు ఎస్సై వీరన్న తెలిపారు. బుధవారం నాడు ఉదయం 6 గంటల సమయంలో మరిపెడ మండలం వెంకంపాడు గ్రామానికి చెందిన బాదావత్ గణేష్ తండ్రి లచ్చు తన ట్రాక్టర్ తో మద్దిరాల మండలం పీర్యతండ గ్రామశివరలోని పాలేరు వాగు నుండి మరిపెడ మండలానికి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా పీర్యతండ గ్రామశివరలో ఇసుక ట్రాక్టర్ నుపట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరన్న తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి చట్టపకారం కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి

*నిడమనూర్ ప్రభాతవార్త జనవరి8*

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలకు ప్రాధాన్యమిస్తామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు బుధవారం నిడమనూరు తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను పేదలు అన్ని వర్గాల సంక్షేమానికి అమలు చేస్తామని అన్నారు. ఈనెల చివరి వారంలో రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ చేస్తామన్నారు. నిడమనూరు మండలంలో92 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు రహదారులు, మౌలిక సదుపాయాలు, విద్య, వైద్య రంగాలు బలోపేతానికి



కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, తహసిల్దార్ కృష్ణయ్య మాజీ జెడ్పిటిసి రామేశ్వరి మట్టా రెడ్డి, కొండా శ్రీనివాస్ రెడ్డి నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, శివ మారయ్య, ఉన్నం చిన్న వీరయ్య, చరక శ్రీను, మీ రెడ్డి వెంకటరమణ, సంకూరి రాంబాబు నాయుడు, కేశవరెడ్డి, గోవిందరెడ్డి, చేకూరు వంశీ, అజ్మత్, కోట్ల సైదులు, సతీష్, బొజ్జ పుల్లయ్య, మెరుగు మధు, మైసయ్య, ఆర్ ఐ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి మృతి బాధాకరం

: ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 8:*



ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పి ఎన్నో కుటుంబాలకు వెలుగునిచ్చిన విశ్రాంత ఉపాధ్యాయుడు వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి మృతి బాధాకరమని ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి అన్నారు. బుధవారం గుర్రంపోడు మండలం వద్దిరెడ్డి గూడెంలో ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు కునూరు సైదిరెడ్డి, వేముల యాదయ్య, మేకల నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ వద్దిరెడ్డి రవీందర్ రెడ్డి, కోటిరెడ్డి, బాలరాజు, రేపాక లక్ష్మయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కనీసం 8 గంటలు నిద్రపోవాలి

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 8:*



విద్యార్థులు కనీసం 8 గంటలు నిద్రపోవాలని డాక్టర్ రాంబాబు, రజితలు తెలిపారు. బుధవారం హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం (ఆర్ బి ఎస్ కె) కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హెల్త్ , హిమోగ్లోబిన్ చెకప్ లను నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండడమంటే సోషల్ గా, ఫిజికల్ గా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. వారానికి ఒకసారి చేతి గోళ్ళను కట్ చేసుకోవాలని, కనీసం 8 గంటల పాటు నిద్రపోవాలని ఇది వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సర్వే అని తెలిపారు. ప్రతిరోజు కనీసం రెండు మూడు లీటర్ల నీటిని తీసుకోవాలని దీని ద్వారా బాడిలో ఏమైనా ఇన్ఫెక్షన్ ఉంటే బయటికి వస్తుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ జాకీర్ హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించిన కార్య క్రమంలో ఫార్మసిస్టు సునీత, ఏఎన్ఎం లలిత , కళాశాల అధ్యాపకులు ఆదిరెడ్డి, లింగమూర్తి, వెంకట్, బాలరాజు, రోశయ్య, సుజాత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై కక్ష్య సాధింపు తగదు

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జనవరి 08:*



బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షయ సాధింపు తగదు అని తిరుమలగిరి సాగర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య అన్నారు ఈ ఫార్ముల కార్ రేస్ కేసు లో ఇరికించి ఏదో ఒకవిధంగా అరెస్ట్ చేయాలనే దుర్బుద్ధి తో సీఎం రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నారు ప్రభుత్వానికి చేతగాని తనం అన్నారు ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలం కావడంతో ప్రజల ద్రుష్టి ని మల్లించడానికి ఎదో ఒక పనికిమాలిన కేసులను పెట్టి బనాఇంచడం కాంగ్రెస్ పార్టీ కి అల వాటుగా మారింది దీనిని బి ఆర్ ఎస్ నాయకులు ప్రజలు తీవ్రంగా కంది స్తున్నారు అన్నారు బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల పై అక్రమ కేసులు పెట్టి కక్షయ సాధింపులకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ కి స్థానిక సంస్థల ఎన్నికలల్లో ప్రజలు బుద్ధిచెప్తారు అన్నారు ఈ కార్యక్రమంలో జాటవత్ రమేష్ శివ కిషన్ పవన్ ముని తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు మహిళా కూలి మృతి

**మిర్యాలగూడ, జనవరి 8 ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు మహిళా కూలీ మృతి చెందిన ఘటన మిర్యాలగూడ మండల పరిధిలో జరిగింది. మిర్యాలగూడ గ్రామీణ-2 ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాష్నగర్కు చెందిన వెలిజాల యాదమ్మ(54) అనే మహిళ వరి నాటు వేసేందుకు కూలీకి వెళ్లింది. పొలంలోని బోర్ వద్ద మధ్యాహ్నం అన్నం తిని చేతులు కడుక్కునే క్రమంలో ప్రమాదవశాత్తు బోర్లో పడి ఊపిరి అడక మృతి చెందింది. మృతురాలి కొడుకు అంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు పాఠశాలల అభివృద్ధికి పాటుపడాలి

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 8:*

ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు పాఠశాలల అభివృద్ధికి పాటుపడాలి అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. బుధవారం అనుముల మండల కేంద్రం హాలియా ఉన్నత పాఠశాలలో తపస్సు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర బాధ్యులు గుర్రం ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రేణిగుంట్ల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి గుర్రం సత్యనారాయణరెడ్డి, మండల బాధ్యులు అక్కయ్య బాబు, రామకృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, రవి, శకుంతల, పాఠశాల ఉపాధ్యాయులు శైలజ, వెంకటరెడ్డి, అంజయ్య, కల్పన, కవిత తదితరులు పాల్గొన్నారు.



# పశు వైద్య శిబిరం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*నిడమనూర్ ప్రభాతవార్త జనవరి8*

నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని పార్వతీపురం గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించడం జరిగింది. రైతులు తమ గేదెలను, ఆవులను పశు వైద్య శిబిరంలో ఇచ్చే మందులను టీకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి తోట చంద్రరావు డాక్టర్ ఏడి వెంకట్ రెడ్డి ముంగి శివ మారయ్య, నందికొండ మట్టారెడ్డి విజయ్ కుమార్ గౌడ్ మీ రెడ్డి వెంకటరమణ, మాజీ సర్పంచ్ బ్రహ్మన్న, వెంకట్రావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

*నడిగూడెం, జనవరి 8, ప్రభాతవార్త*

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపైన, రోడ్డు ప్రమాదాలపై స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల లో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అజయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామం లో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, తిగిలీ కార్డ్ వివరాలు, వీగిశ వివరాలు ఇతరులకు తెలపవద్దు అన్నారు.ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు ..సమాచారం ఇవ్వాలని తెలిపారు. ..వ్యక్తిగత సమాచారం,



బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్ వాణి, వైస్ ప్రిన్సిపాల్ ఏ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి

# ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని వినతి

*మునగాల జనవరి 8 ప్రభాతవార్త*



ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులుకు సామా జిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూములను గతంలో ఇందిరమ్మ ఇళ్ల కు కేటాయించిన మిగిలిన ఖాళీ స్థలాలను గుర్తించి మరియు గ్రామ కంఠం భూములను సర్వే చేయించి. అర్హులైన వారికి ఇట్టి స్థలాలను ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్లకు ఖాళీ స్థలం లేని నిరుపేదలకు కేటాయించాలని కోరారు. నరసింహ పురం లో ఉన్న గతంలో ఇందిరమ్మ ఇళ్ల కు కేటాయించిన స్థలంలో మిగిలిన స్థలాలను గుర్తించి సర్వే చేయించి లబ్ధిదారులకు కేటాయించాలని మండల పరిధిలోని ఉన్న అన్ని గ్రామాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాల తో పాటు ఇళ్లు మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు. ప్రస్తుతం సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా ప్రస్తుతం ఖాళీ స్థలం ఉన్న వారికి మాత్రమే ఇల్లు నిర్మించుకోవడానికి మాత్రమే అవకాశం కల్పించిన నేపథ్యంలో ప్రస్తుతం ఎలాంటి ఇల్లు ఖాళీ స్థలం కూడా లేకుండా అద్దె ఇళ్లలో ఉంటున్న అర్హులైన నిరుపేదలకు ఈ పథకం వర్తించక నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి రాజకీయాలతో సంబంధం లేకుండా వారికి ఇళ్లు మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని తహశీల్దార్ ను కోరారు

# బహుదొడ్డి రామారావు జీవితం ఆదర్శం

# ములకలపల్లి రాములు

*మునగాల జనవరి 8 ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ బహుదొడ్డి రామారావు జీవితం నేటి తరానికి ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు . బుధవారం మండలం లోని కొక్కిరేణి గ్రామంలో రామారావు 21వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో తన చదువుకు స్వస్తి చెప్పి విప్లవ రాజకీయా లకు ఆకర్షితుడై ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో ఆయన కీలక పాత్ర పోషించాలని కొనియాడారు. .రామారావు డివిజన్ రైతు సంఘం అధ్యక్షుడిగా సింగిల్ విండో చైర్మన్ గా గ్రామ సర్పంచిగా సుదీర్ఘకాలం పాటు ప్రజాప్రతినిగా పనిచేశారని గుర్తు చేశారు. కొక్కిరేణి గ్రామ అభివృద్ధిలో చాలా ముఖ్యమైన పాత్ర పోషించారని వారన్నారు. ఎన్నో నిర్బంధాలను అధిగమిస్తూ ప్రజల బాధలను తన బాధగా భావించి గ్రామంలో ఉన్న పేద ప్రజలందరికీ ఇతోతికంగా సహకరించిన గొప్ప దానకర్ణుడు రామారావు అని




ఆయన అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మెదర మట్ల వెంకటేశ్వర్ రావు సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మిట్ట గడుపుల . ముత్యాలు వట్టేపు. సైదులు సింగల్ విండో చైర్మన్ చందా చంద్రయ్య మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య గ్రామ మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న. మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం. సిపిఎం గ్రామ నాయ కులు నిడిగొండ . శంబయ్య ,ములకలపల్లి సైదులు ఇంటూరు. హుస్సేన్ మామిడి .గురుమూర్తి ములకలపల్లి . నాగరాజు డివైఎఫ్ఐ నాయకులు ఒట్టేపు చిన్న సైదులు తదితరులు పాల్గొన్నారు

# గుడి సొమ్ము ..కమిటీ పేరుతో స్వాహా

**చిలుకూరు 8 జనవరి ప్రభాతవార్త** మండల కేంద్రంలోని కాలువ ఒడ్డున శ్రీ అభయాంజనేయ స్వామి సొమ్ము కమిటీ పేరుతో కాజేసినట్లు పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు ఈ దేవా లయానికి చుట్టుపక్క గ్రామాల నుండే కాకుండా దూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకుంటూరు అయితే భక్తులు



చందాలు లోనే కాకుండా ఆభరణాల రూపంలో ఎక్కువ మొత్తంలో స్వామివారికి సమర్పిస్తారు ఆ డబ్బులు గ్రామానికి చెందిన అందరూ సొంత అకౌంట్లలో జమ చేసుకున్నారు కానుకలు ఇచ్చిన భక్తులు మేము దేవునికి కానుకగా ఇచ్చిన ఆభరణాలు ఎప్పుడూ కూడా అలంకరణలో కనిపించడం లేదని పూజారిని అడిగారు దీంతో గుడిలో ఉన్న వెండి వస్తువులను కమిటీ వారు కరగబోసి అమ్మి ఆ డబ్బులను కూడా స్వాహా చేశారని పలువురు ఆరోపిస్తున్నారు ఈ గుడి డబ్బు లలో కమిటీ వారి వాటా నేను వాటా ఎంతో అని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు పూజారిని వివరణ కోరగా గుడిలో ఉన్న దేవుని ఆభరణాలు కమిటీ వారు తీసుకపోయి కరగబోసి అమ్మిన మాట వాస్తవమేనని అట్టి డబ్బులతో దేవునికి ఏదైనా వస్తువు తీసుకొస్తామని చెప్పి తీసుకురాలేదన్నారు ఈ విషయమై ఎండోమెంట్ వారికి సమాచారం అందిస్తానని చెప్పగా కమిటీ వారు వద్దన్నారని పూజారి రజినీకాంత్ ఆచార్య వివరణ ఇచ్చారు

# సైబర్ నేరాలపై అవగాహన

*చిలుకూరు 8 జనవరి ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో బుధవారం విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రాంబాబు మాట్లాడుతూ డిజిటల్ అరెస్టులో భాగంగా మోసాల పట్ల పలు జాగ్రత్తలు వహించాలని విద్యార్థులకు సూచించారు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే సమాచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత ఫూటలతో డీపీలుగా పెట్టొద్దు అన్నారు గంజాయి డ్రగ్స్, మత్తుమందులు గుట్కాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు సైబర్ నేరాల బారిన పడితే అదేరా పడకుండా 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు






# డీలర్లకు చేరిన రేషన్ బియ్యం

*కోదాడ టౌన్ జనవరి 8 ప్రభాతవార్త.*

హమాలీ కార్మికుల సమ్మె తొ నిలిచిన రేషన్ బియ్యం బుధవారం తిరిగి ప్రారంభం ఐనది. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీతో తమనిరసన కార్యక్రమాన్ని విరమిస్తూ రేషన్ దుకాణాలకు రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు ఎల్ ఎం ఎస్ కార్మికులు తెలిపారు. కోదాడ ఎల్ ఎం ఎస్ గోదాం ద్వారా నియోజకవర్గం పరిధిలోని కోదాడ చిలుకూరు నడిగూడెం మునగాల అనంతగిరి మేళ్లచెరువు మండల్లాలో 147 రేషన్ దుకాణాలకు రేషన్ సరఫరా జరుగుతుంది. 50కేజీ ల బస్తాకు రూ 26 చొప్పున 2023వరకు చెల్లించిన తదుపరి ఒప్పందంప్రకారం 2024 జనవరి నుండి బస్తాకు అదనంగా రూ.3 చెల్లించవలిసిన అధికారులు చెల్లించకపోవడం తొ కార్మికులు బియ్యం తరలింపు ను నిలిపివేశారు. మంత్రి ఉత్తమ్ కుమారరెడ్డి హామీ ఇవ్వడంతో తమ ఆందోళన ను విరామిస్తున్నట్లు కార్మికులు తెలిపారు. బుధవారం 6 లారీల ద్వారా 14 రేషన్ దుకాణాలు కు రేషన్ బియ్యన్ని సరఫరా చేసినట్లు కార్మికులు తెలిపారు.

# వేతనాలు పెంచాలి

*నడిగూడెం, జనవరి 8, ప్రభాతవార్త*

నఅంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు ప్రభుత్వము వేతనాలను పెంచాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా నెలకు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెంచిన గౌరవ వేతనము 9 మాసాలుగా చెల్లించడం లేదని దీంతో అంగన్వాడీ టీచర్లు ఆర్థిక ఇబ్బందు లకు గురవు తున్నారు అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయ పోవడం అన్యాయ మన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలను నిర్మించాలని ఖాళీగా ఉన్న ఆయా పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలను సమర్థ వంతంగా నిర్వహించడంలో టీచర్లు ఆయాలు ఎంతగానో కష్టపడు తున్నారు అన్నారు. వేతనాలను పెంచి ఇబ్బందులను తీర్చాలన్నారు.

# రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు

# వాహదారులు జాగ్రత్తలు పాటించాలి

ఎస్ఐ ప్రవీణ్ కుమార్

**మునగాల జనవరి 8 ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు వాహన




దారులు జాగ్రత్తలు పాటిం చాలని మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం గణపవరం క్రాస్ రోడ్డు అండర్ పాస్ వద్ద రోడ్డు బద్రత వారోత్స వా లు నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లా డుతూ అతి వేగం అత్యంత ప్రమాదకరమన్నారు.హెల్మెట్ లేకుండా బైక్ నడపరాదని సూచించారు. సీటు బెల్ట్ పె ట్టుకొని కారు నడపాలన్నారు.ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయ రాదని చెప్పారు. పరిమితికి మించి లోడ్ వేయడం ప్రమాదం చట్ట రీత్యా నేరమని తెలిపారు. మైనర్లు డ్రైవింగ్ చేయరాదని సూచించా రు.పార్కింగ్ లేని చోట వాహనాలు నిలపరాదని గుర్తుచేశారు. రాంగ్ రూట్ ప్రయాణం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. వాహనాలు జాగ్రత్తగా నడిపి క్షేమంగా ఇల్లు చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్,సిపిఎం నాయకులు దేవరం వెంకటరెడ్డి, కాంగ్రెసు నాయకులు గంధం సైదులు, శేటిగిరి, సిహెచ్ సీతారాం,పోలీసు సిబ్బంది శివ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గంధం నారాయణ, షేక్ జానీమియా, తంగేళ్ల. వెంకన్న, వీరస్వామి మునగాల కోదాడ ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి

## త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

*భువనగిరి జనవరి 8, ప్రభాతవార్త:*

స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మహిళా సాధికారత లో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందన్నా రు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించి,అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను అయన ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడికో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తె లిపారు. ప్రధానమంత్రి పీఎం కుసుమ పథకంలో భాగం గా రైత ులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందని,ఆ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టీజీ రెడీకో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందన్నా రు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడుతూ స్వయం సహాయక సంఘముల సభ్యుల సహకారముతో దేవాలయ,ప్రభుత్వ భూములలో సోలార్ పవర్ ప్లాంటు ఏర్పాటుకు, కరెంట్ ఉత్పత్తి చేయుటకు యాదాద్రి భువనగిరి జిల్లా లోని మోత్కూరు మున్సిపాలిటీ పరిదిలోని బు జిలాపురం గ్రామం లో గల శ్రీ మత్స్య గిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం భూమి సర్వే నెం 452, 453 లలోని ఎకరములు 15.33 గుంటల స్థలం సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు స్థలం పరిశీలించి ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు..మిగతా ప్రక్రియ కూడా వేగవంతం పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లోజిల్లా అటవీ శాఖ అధికారి పద్మజా , ఎలక్ట్రిసిటీ ఎస్ ఇ సుదీర్ , డి ఇ శ్రీనివాస్ చారి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# 10న బ్రహ్మకుమారిస్ సైలెంట్ రీట్రీట్ సెంటర్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

*బీబీనగర్ జనవరి 8, ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని మహాదేవపురం గ్రామంలో గల బ్రహ్మకుమారిస్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బికే రాజ్ కుమారి, బి కే సునీత లు తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వారు గత రెండు సంవత్సరాల క్రితం బ్రహ్మకుమారిస్ రిట్రీట్ సెంటర్ ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వర్చువల్ గా ప్రారంభించారు. ఈనెల 10న జరిగే ద్వితీయ వార్షికోత్సవ వేడుకలకు అంతర్జాతీయ మోంట్ అబూ నుండి సెక్రటరీ జనరల్ రాజయోగి బ్రిజ్ మోహన్ జి, జైంట్ చీఫ్ రాజయోగిని సంతోష్ దీదీ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. శుక్రవారం సాయంత్రం 3 గంటలకు ప్రభులీల భవన్ అనే నూతనంగా నిర్మించిన స్పిరిచువల్ సర్వీస్ ట్రైనింగ్ కాంప్లెక్స్ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు సైలెన్స్ రీట్రీట్ సెంటర్ నూతనంగా చేపడుతున్న యునైటెడ్ మైండ్స్ ఫర్ ఏ బ్రైటర్ భారత్ ప్రాజెక్టు లాంచింగ్ చేయబడుతుందని తెలిపారు. దేశ అభివృద్ధి కోసం ప్రభుత్వ, ప్రైవేటు సామాజిక, ధార్మిక, ఆధ్యాత్మిక రంగాల్లో జరుగుతున్న ప్రయత్నాలు అన్నిటిని ఏకతాటికి తెచ్చి కలిసికట్టుగా సామాజిక, సంక్షేమ పథకాలు కార్యక్రమాలను అమలుపరిచే బృహతర లక్ష్యంతో ఈ ప్రాజెక్టు ఆవిష్కృతం కాబోతుందని తెలిపారు. వ్యక్తి ప్రగతి దేశ ప్రగతి అనే నినాదంతో నీతి అయోగ్ విజన్ ఫర్ వికసిత్ భారత్ స్ఫూర్తిని అందిపుచ్చుకొని మారుమూల అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగు నింపే సాసక్తి కరణ కార్యక్రమాల నిర్వహణకు యునైటెడ్ మైండ్స్ ప్రాజెక్టుని చక్కని ఐక్యవేదికగా మలిచేందుకు సైలెన్స్ రీ ట్రీట్ సెంటర్ స్వర్ణిమ భారతావనికై బ్రైటర్ భారత దిశగా ముందడుగు వేస్తున్నట్టు తెలిపారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## కస్తూరిబా పాఠశాలలో ముగ్గుల పోటీలు

*మోత్కూర్ జనవరి 8 ప్రభాతవార్త.*

మోత్కూరు మున్సిపార్టీ పరిధిలోని కస్తూరిబా పాఠశాలలో ఈనెల 11 నుండి ముగ్గుల పోటీలు మరియు కబడ్డీ వాలీబాల్ షటిల్ పోటీలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మి నరసింహారెడ్డి మున్సిపల్ కమిషనర్ సి శ్రీకాంత్ తెలిపారు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం మరియు అక్షర పక్ష నాయకులతో సమాలోచన జరిపిన అనంతరం ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తీర్మానం చేసినట్లు వారు తెలిపారు 11 తేదీన 9 గంటలకు వీటిని ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు ఆసక్తి కల యువకులు మహిళలు పాల్గొనవలసిందిగా వారు కోరారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బో ల్లపల్లి వెంకటయ్య కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## సహృదయ అనాధ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

*ఆత్మకూరు(ఎం) జనవరి 8 ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణ శివారులోని రాయగిరిలో సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో బుధవారం మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన మేడి స్వామి ఆశ్రమంలోని వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో"సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమంలో" నివసిస్తున్న 51 మంది అనాధ వృద్ధులకు,మానసిక వికలాంగులకు బ్రేడ్స్ పంపిణీ చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం చేసే సహాయం చిన్నదే కావచ్చు కానీ ఒక పూట వారి కడుపు నింపే అదృష్టం దక్కిందన్నారు

## గ్రంథాలయాలలో మౌలిక వసతులు కల్పించాలి

*భువనగిరి రూరల్ జనవరి 8 ప్రభాతవార్త*



:జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు అవైస్ రెహమాన్ చిస్తి అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా డీఈవో కె. సత్యనారాయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా శాఖ గ్రంథాలయం పరిధిలోని గుండాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, వలిగొండ , తుర్కపల్లి శాఖ గ్రంథాలయాల భావన నిర్మాణాలకు , ఆలేరు రామన్నపేట శాఖ గ్రంథాలయాలలో భవన మరమ్మత్తులు ఆమోదం, జిల్లా కేంద్ర గ్రంథాలయం,జిల్లాలోని శాఖా గ్రంథాలయాలలో మౌలిక వసతులు కల్పించుటకు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఎస్ మమత, జిల్లా పంచాయతీ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ ఎం శ్రీనివాసాచారి, కార్యదర్శి ఎం సుధీర్, గ్రంథాలయం సిబ్బంది పాల్గొన్నారు.




## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

*రామన్నపేట, జనవరి 8 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన కొంపెల్లి విజయానందం ఇటీవల అనారోగ్యానికి గురికాగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించు కున్నా రు. అనంతరం సీఎం సహాయ ి నిధికి దరఖాస్తు చేసుకోగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవతో మంజూరైన 60 వేల రూపాయల ముఖ్యమంత్రి సహా నిధి చెక్కును బుధవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశాల మేరకు చెక్కును పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిది ఒక వరం లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకవరపు మధుబాబు గోదాస్ పృథ్వీరాజ్ వనం చంద్రశేఖర్ మొహమ్మద్ రెహాన్ పున్న అమర్ ఆముద లక్ష్మణ్ మహమ్మద్ మహబూబ్ అలీ మిర్జా ఖదీర్ బేగ్ అనంత కుమార్ గొలుసుల ప్రసాద్ మొహమ్మద్ రిజ్వాన్ కేశవ్ దాస్ విజయ్ లవణం సాయి మొహమ్మద్ అజార్ కొంపెల్లి సురేష్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ 1104 సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*బీబీనగర్ జనవరి 8, ప్రభాతవార్త:*



విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం1104 క్యాలెండర్, డైరీలను ఆ సంఘం నాయకులు బుధవారం ఆవిష్కరించారు. అనంతరం సంఘం జండా దిమ్మకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి. యాదగిరి, జిల్లా సెక్రెటరీ అమర్నాథ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. సత్యనారాయణ, డివిజన్ సెక్రెటరీ రమేష్ రెడ్డి, సబ్ డివిజనల్ నాయకులు పి. శ్రీనివాస్, బీబీనగర్ సెక్షన్ నాయకులు లుంబా నాయక్, బొమ్మలరామారం సెక్షన్ నాయకులు లింగ నాయక్, ఎస్సీ ఎస్టీ బీబీనగర్ సెక్షన్ నాయకులు ఎం. వెంకన్న, సీనియర్ నాయకులు గడ్డం ఎల్లాజీ, నంద నాయక్, రాజ మల్లేష్, కె. బాల నరసింహ్మా,కే. స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల మహాగర్జన సభను విజయవంతం చేయాలి

*భువనగిరి రూరల్ జనవరి 8 ప్రభాతవార్త:*

హైదరాబాదులో జరిగే మాదిగల మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బూషి మహేష్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణ కేంద్రంలోని రహదారి బంగ్లాలో నిర్వహించిన జిల్లా రౌండ్ టేబుల్ సమావేశనికి కోర్ కమిటీ సభ్యుడు,జిల్లా ఇన్చార్జ్ కూరెళ్ళ రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ పాపన్న నాయకత్వంలో జనవరి 19న హైదరాబాదులో జరిగే మాదిగల మహా గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి గ్రామము నుండి అధిక సంఖ్యలో మాదిగలు,మాదిగ ఉపకులాల ప్రజలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ,..సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏబిసిడి వర్గీకరణ చేసి మాదిగలకు ఇచ్చిన హామీలని నిలబెట్టు కోని, దళితులకు ఇచ్చిన ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భైరపాక నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి, బి పరుశరాములు, జిల్లా కార్యదర్శి ఇటిక్యాల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

...అదనపు కలెక్టర్ శ్రీనివాసులు

చింతపల్లి,జనవరి8,ప్రభాతవార్త:



ప్రభుత్వం భూనిర్వాసితులకు అండగా ఉంటుందని నల్లగొండ అదనపు కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్స్ లో డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న శివన్నగూడెలో భూములు కోల్పోతున్న మర్రిగూడెం గ్రామ భూ నిర్వాసితులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 289 మంది భూనిర్వాసితులకు చింతపల్లి మండల కేంద్రంలో 154 సర్వే నెంబర్లో పునరావాసం కింద ప్లాట్లను డ్రా పద్దతిలో లబ్దిదారులను ఎంపిక



చేసి వారికి ప్లాట్ల నెంబర్లను కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ మునుగోడు నియోజకవర్గాలలోని ప్రజలకు సాగు, తాగునీరు అందించేందుకు ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకం చేపట్టిందన్నారు. ప్రాజెక్టులో భూములు కోల్పోయే రైతులకు పునరావాసం కింద ప్లాట్లు కేటాయించడం జరిగిందన్నారు. వారికి మౌలిక సదుపాయాలైన రోడ్లు, వాటర్ ట్యాంకులు, విద్యుత్,విద్య తదితర అన్ని రకాల సదు పాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, ఈఈ రాములు,డిఈ కాసిం,ఏఈ రఘు,మర్రిగూడ ఎమ్మార్వో శ్రీనివాస్, చింతపల్లి ఎమ్మార్వో రమాకాంత్ శర్మ,ఆర్ఐలు సునీత, రామారావు, మండల సర్వేయర్ రతన్‌లాల్,రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడికి నిరసన

...బిజెపి,బిజెవైఎం

**చండూరు,జనవరి8,ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం దుర్మార్గపు చర్య అని బిజెపి శ్రేణులు అన్నారు. దీనిని నిరసిస్తూ చండూరు మండల కేంద్రంలో బిజెపి,బిజెవైఎం ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల్లా తాము దాడి చేయడం ప్రారంభిస్తే ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మిగలదని, ఒక్క కాంగ్రెస్ నాయకుడు మిగలరు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఇలాంటి దూర్మర్గపు చర్యలకు పాల్పడటం మూర్కత్వం అని అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర



నాయకులు కోమటి వీరేశం,జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి గౌడ్, బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, బూతరాజు శ్రీహరి, స్థానిక బిజెపి నాయకులు బొబ్బిలి శివ,పడసనబోయిన శ్రీను, రావిరాల శ్రీనివాస్,పేర్ల గణేష్,సామ వెంకట్‌రెడ్డి,జెట్టి యాదయ్య, సోమ శంకర్,దోటి శివ,కటకం నరేష్,ఇరిగి శివ,తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

...డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్

**చింతపల్లి,జనవరి8,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలని నల్లగొండ డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు పొంచి ఉన్నందున వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంతోపాటు సబ్ సెంటర్లలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య



సిబ్బంది కృషి చేయాలని అన్నారు.విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం రికార్డులను పరిశీలించారు.వారి వెంట డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.కేస రవి, పిహెచ్‌సి వైద్యాధికారులు డా.శ్రీదేవి,డా.ఇక్బాల్,వైద్య సిబ్బంది ఉన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, జనవరి 08, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అచ్చమ్మ కుంట తండా గ్రామానికి చెందిన నేనావత్ ప్రవీణ్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ బుధవారం ప్రవీణ్ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా ముదిగొండ గ్రామానికి చెందిన అపనల నరసింహా ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్ మృతుడి నరసింహా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ముక్కమల వెంకటయ్య గౌడ్, లోకసాని శ్రీధర్ రెడ్డి, కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపిటిసి జీవన్ తదితరులు ఉన్నారు.

# మైనార్టీల స్మశాన వాటిక పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

దేవరకొండ, జనవరి 08, ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని దర్గా ప్రక్కల మైనార్టీల స్మశాన వాటిక పనులను ప్రజా ప్రతినిధులు, మైనార్టీ నాయకులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వైస్ చైర్మన్ రహత్ అలీ, ముక్కామల వెంకటయ్య గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనుస్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.




# నేడు మర్రిగూడలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

మర్రిగూడ,జనవరి8,ప్రభాతవార్త:

మర్రిగూడ మండలంలోని లబ్దిదారులకు మంజూరు అయిన కళ్యాణలక్ష్మి చెక్కులను నేడుస్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పంపిణి చేయన్నుట్లు తహసీల్దార్ బి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని 19 గ్రామాలలో 94 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణి చేయన్నుట్లు ఆయన తెలిపారు.ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ తెలిపిన వివరాల ప్రకారం కార్యాలయానికి హాజరు కావాలని ఆయన కోరారు.

# అక్రమ సారాయిని నాంపల్లి ఎక్సైజ్ అధికారులు పట్టివేత

మర్రిగూడ,జనవరి8,ప్రభాతవార్త:



నాంపల్లి సర్కిల్ పరిధిలో సంబందిత ఎక్సైజ్ అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాంపల్లి మండలం రాయినిగుంటతండాలో బుధవారం ఎక్సైజ్ టీం దాడులు నిర్వహించి అక్రమ సారా తయారిదారులను పట్టుకున్నారు. ఇందులో భాగంగా రాయిని కుంటతండాకు చెందిన మెఘావత్ ప్రదీప్‌కుమార్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై సారాను తరలిస్తూ పట్టుపడినట్లు ,అతనివద్ద నుండి 5లీట్లర్ల సారాయిని,ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ సైదులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రభుత్వ ఆదేశాను సారం అక్రమ సారాయికి ప్రోత్సహించినా,తయారు చేసినా వారిపై చట్ట పరంగా చర్యలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో సిబ్బంది రియాజ్,నాగరాజు, బాబా,జానీ నాగేశ్వర్‌రావు, అశోక్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ పశువైద్య ఆసుపత్రిని జిల్లా అధికారి ఆకస్మిక తనిఖీ

మర్రిగూడ,జనవరి8,ప్రభాతవార్త:



మర్రిగూడ మండల కేంద్రం పశువైద్య ఆసుపత్రిని సంబందిత జిల్లా అధికారి డాక్టర్ ఖాద్రి బుధవారం ఆకస్మిక తనిఖి నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రకాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మూగజీవాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ డాక్టర్లు,సిబ్బంది అందుబాటులో ఉండాలని ,రైతులకు అందబాటులో ఉండి సమయపాలనపాటిస్తూ పశువులకు వైద్యం అందించేవిదంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ధరణి దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా డ్రైవ్ మోడ్‌లో పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నకిరేకల్( కేతపల్లి) ప్రభాతవార్త జనవరి 8** బుధవారం నల్గొండ జిల్లా, కేతేపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి ఫైళ్లను, ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు. సక్సే షన్, మ్యుటేషన్లను ప్రాధాన్యతా క్రమంలో పరిష్క రించాలని,ఎక్కువ రోజులు పెండింగ్ లో లేకుండా చూసుకోవాలని అన్నారు. భూమి సమస్య లతో పాటు,ఇతర రెవిన్యూ అంశాలకు సంబంధించిన పిర్యాదు లన్ని సకాలంలో పరిష్కరించి సమస్యలు లేని కార్యాలయంగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రతి విషయంపై క్షుణ్ణంగా పరిశీలించి పరిష్క రించాలని, క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించే వాటిని క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించి పరిష్కరించాలన్నారు. ఎలాంటి సమస్య లేకున్నా పదేపదే సమర్పించే బోగస్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి కేంద్రకరించి మరో సారి దరఖాస్తు చేయకుండా చర్య తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బండపాలెం గ్రామానికి చెందిన భూమి సమస్యపై వచ్చిన పిర్యాదు దారులతో మాట్లా డారు. భూమి మోకా పై ఉన్నవారు, పట్టా వివరాలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివాదం ఉన్న భూమి విషయం లో ఇరువైపులా నిరభ్యంతర ధ్రువపత్రాన్ని తీసుకొని భూమి మోకా మీద ఉన్న వారికి నిబంధనల ప్రకారం పట్టా చేయాలని తహసిల్దారు మధుసూదన్ రెడ్డికి సూచించారు.ఎంపిటిఓ తో మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం కొరవకుండా చర్యలు తీసుకోవాలని ,ఇందిరమ్మ ఇండ్ల సర్వే డేటా ఎంట్రీ తదితర అంశాలపై సూచనలు చేశారు. తరచు పాఠశాలలు,ఇతర సంస్థలు సందర్శించా లని ఆదేశించారు. తహసిల్దార్ మనసూదన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేటు స్కూళ్ళపై చర్యలు తీసుకోవాలి

ఎంఈఓకు వినతి పత్రం

నార్కట్‌పల్లి, జనవరి 8 ప్రభాతవార్త




పదవ తరగతి సంవత్సరాంత పబ్లిక్ పరీక్షల సమయంలో విద్యార్థులను ఫీజుల పేరుతో ప్రైవేటు యాజమాన్యం రక్తం త్రాగుతున్నారని, నిర్ణీత రుసుముకంటే అధిక మొత్తంలో ఫీజులను ముక్కు పిండి వసూలు చేస్తున్నారని అటువంటివ వారిపై కఠిన చర్యలు తసుకోవాలని కోరుతూ మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహ్మకు వనతి పత్రాన్ని అందించారు బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ప్రతి విద్యార్థి నుండి రూ.125/- నిర్ణయించగా ప్రైవేటు స్కూళ్ళ యాజమాన్యాలు మాత్రం విద్యార్థుల వద్దనుండి రూ.1000/- నుండి రూ.2500/- వసూలు చేస్తున్నారని ఆరోపించారు.అందుకు తగిన పూర్తి ఆధారాలను చూపించి ప్రశ్నించగా ఎంఈఓ, డిఈఓలకు కూడా ఇవ్వాలని సదరు పాఠశాల యాజమాన్యం వివరించిన నేపథ్యంలో ఎంఈఓకు వినతి పత్రాన్ని అందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.30 మంది ఉండాల్సిన తరగతి గదిలో 70-80 మంది విద్యార్థులను ఉంచి పాఠాలు నేర్పడంతో పాటు, విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా టాయిలెట్లను కూడా ఏర్పాటు చేయడంలేదని, పైగా ఫీజులు చెల్లించలేదని విద్యార్థులను ఎండలో నిలబెడుతున్నారని ఆరోపించారు.శానిటేషన్, టెట్ అర్హత సాధించని ఉపాధ్యాయులు, ట్యూషన్ ఫీజులు, యూనిఫాం ఫీజులను, డొనేషన్లను, బుక్స్ ఫీజులు వసూలు చేయడం , విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధించడంతో పాటు , సర్వీసు అయిపోయిన బస్సులను నడిపి పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, విద్యను వ్యాపారం చేయొద్దన్న సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్‌ను బేఖాతరు చేస్తున్న ఆయా ప్రైవేటు విద్యాసంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమల్లోకి తేవాలని, ప్రైవేటు స్కూల్‌లపై ఒక కమిటీ వేసి అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని, టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు చేసి సమస్యలను తెలపడానికి వసతి కల్పించాలని ఆయన కోరారు.ఆయన వెంట బిసి యువజన సంఘం నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, భాస్కర్, మల్లారెడ్డి, సుధీర్, రామన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎంఈఓ వివరణః-** మోదీరాందేవ్ ఇచ్చిన ఫిర్యాదుల పై మండల ఎంఈఓను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల పరీక్షల ఫీజుల చెల్లింపులు పూర్తిగా ఆన్‌లైన్లోనే జరుగుతాయని, వీటిపై ఎటువంటి అక్రమాలకు తావులేదని , ఎంఈఓలకు, డిఈఓలకు చెల్లించే ఆస్కారమే లేదని ఆయన స్పష్టం చేశారు.అదే విధంగా ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజుల వసూలుపై అందిన ఫిర్యాదుల మేరకు ఆయా పాఠశాలల్లో విచారణ చేపట్టి పూర్తి నివేదికను రూపొందిస్తామని , ఫిర్యాదులు రుజువైతే అటువంటి పాఠశాలలపై వారం రోజుల్లో తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రైవేటు పాఠశాలలు ఎటువంటి అధిక ఫీజులు వసూలు చేయకుండా నియమ నిబంధనలను పాటించాలని అన్నారు.

# భాజపా కార్యాలయంపై దాడి హేయమైన చర్యన

బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ గరిషె నరేష్



**చిట్యాల రూరల్, జనవరి 08, ప్రభాతవార్త :** హైదరాబాద్ లో బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడం హేయమైన చర్య అని బీజేవైఎం నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గరిషె నరేష్ బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రియాంక గాంధీపై చేసిన వ్యాఖ్యలకు బీజేపీ మాజీ ఎంపీ క్షమాపణ చెప్పారని అయినా సరే కాంగ్రెస్ శ్రేణులు బీజేపీ కార్యాలయంపై దాడి చేసి రౌడీల్లాగా ప్రవర్తించారన్నారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని కాంగ్రెస్ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరినైనా విమర్శించే హక్కు ఉందని, చట్టపరంగా ముందుకు వెళ్లాలే కానీ అధికారం ఉందని భౌతిక దాడులకు పాల్పడితే బీజేపీ శ్రేణులు చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. బీజేపీ కార్యాలయంపై, అందులో ఉన్న కార్యకర్తలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన వ్యక్తులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు గురుకుల స్టడీ మెటీరియల్ అందజేత

**చిట్యాల రూరల్, జనవరి 08, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, ఏపూర్, బోయగుబ్బ గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాలలో నాలుగో తరగతి చదివే విద్యార్థులకు గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనువాస్ స్థానిక స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్ రెడ్డితో కలిసి గురుకుల స్టడీ మెటీరియల్ ను బుధవారం అందజేశారు. 202526 విద్యా సంవత్సరంలో గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందేందుకు వచ్చేనెల 23న ప్రభుత్వం నిర్వహించనున్న విటీజీ సెట్ పరీక్షకు సన్నద్ధమయ్యేందుకు ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. విద్యార్థులు స్టడీ మెటిరియల్ ను సద్వి నియోగం చేసుకొని గురుకుల పాఠశాలల్లో సీట్లను సాధించాలని ఆకాం క్షించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పేదరికాన్ని జయించి విద్య, ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని అందుకు విపంచి ఫౌండేషన్ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎంలు గరిషె అంజయ్య, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు కూరెళ్ళ నర్సింహ్మాచారి, వెల్లంకి లక్ష్మణాచారి, సీఆర్పీ జయకాంత్, ఉపాధ్యాయులు గోపగోని శ్రీనివాస్, కృష్ణ, నమః శివాయ, అనురాధ, శాంతి, పాల్గొన్నారు.






# అనుచిత వ్యాక్యాలు చేసిన రమేష్ బిధురిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

నకిరేకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన నాయకులు

కోమ్మనబోయిన సైదులు



**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 8** కాంగ్రెస్ పార్టీ వయానాడ్ ఎంపీ శ్రీమతి ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ మాజీ ఎంపీ రమేష్ భిధురి ని వెంటనే బీజేపీ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ... రమేష్ భిధురి పై నకిరేకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాధు చేయడం జరిగింది.నాటి మణిపూర్ ఘటన నుండి నేటి ప్రియాంక గాంధీ పై చేసిన వ్యాఖ్యల వరకు బీజేపీ ప్రభుత్వ వైఖరి మహిళా లోకం పట్ల ఎంత చిద్దశుద్ధి తో ఉందో ప్రజలు గమనిస్తున్నారని దినికి తగిన మూల్యం బీజేపీ ప్రభుత్వం ఎదురుకుంటుంది అని విళీగీ। , యూత్ కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు... ఈ కార్యక్రమం లో విళీగీ। రాష్ట్ర నాయకులు కొమ్మనబోయిన సైదులు మరియు జిల్లా కాంగ్రెస్ మైనారిటీ నాయకులు జహంగీర్,జిల్లా యువ నాయకులు ఉగ్గిడి శ్రీనివాస్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు గణేష్, సింహాద్రి, సంజయ్,జాని,అజయ్,తరుణ్,గోపి,అరవింద్ తదితరులు పాల్గొన్నారు...

# సర్వీసులను క్రమబద్ధీకరించాలి

నార్కట్‌పల్లి, జనవరి 8 ప్రభాతవార్త



మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు తోడ్పడాలని కోరుతూ ఎంజియు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్‌కు వినతి పత్రాన్ని అందించారు కాంట్రాక్టు అధ్యాపకులు.దశాబ్దాలుగా ఉన్నత విద్యలో సేవ లందిస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల న్యాయమైన విన్నపాన్ని పరిగణించి క్రమబద్ధీకరించాలని కోరారు.కార్యక్రమంలో డా॥చింత శ్యామ్, డా॥తిరుపతయ్య, డా॥జ్యోతి , రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితమై స్వచ్ఛమైన నీరు అందించడం హర్షణీయం

నార్కట్‌పల్లి, జనవరి 8 ప్రభాతవార్త

పేద విద్యార్థులకు సురక్షితమైన స్వచ్ఛమైన త్రాగు నీరందించడాన్కిఇ దాతలు ముందుకు రావడం హర్షణీయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.బుధవారం అప్పాజిపేట పాఠశాలలో స్ఫూర్తి ఫౌండేషన్ 3డి యూత్ ఆధ్వర్యంలో అందించిన వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, జక్కల రవి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో దొంగతనాల నివారణకు పటిష్ఠ నిఘా

ప్రత్యేక బృందాలు ఏర్పాటు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

మీ ఇంటి పరిసరాల్లో,కాలనీల్లో మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత ఎంతో ముఖ్యం.

అనుమానిత వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి,వెంటనే తగు సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ కి అందించాలి.




**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 8** జిల్లా పోలీసు కార్యా లయంలో పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లాలో దొంగతనాలు నివారణకు పగలు రాత్రి పటిష్ఠ గస్తీ నిర్వహించాలని, పాత నేరస్తుల కదలికలపైన ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. రాత్రి,పగలు అన్ని ప్రాంతాల్లో క్షుణ్ణంగా గస్తీ నిర్వహించాలని పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అనుమానిత వ్యక్తుల కదలికల పైన నిఘా పెట్టాలని అన్నారు .ప్రతి కాలనిలలో ముఖ్యమైన కూడలిలో, రహదారుల వెంట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా ప్రజలు కూడా ఈ విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో దొంగతనాల నివారణకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ఠ నిఘా ఏర్పటు చేసి అన్ని ప్రాంతాలలో నిఘా పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టామని అన్నారు.మీ ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో,షాపులలో సిసిటివి కెమెరాలు అమర్చుకోవడం చాలా ముఖ్యమని, ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలిక పై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందని అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో,షాపులలో మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనాల నియంత్రణ జిల్లా ప్రజలు ఈ దిగువ తెలియజేసిన న్నిబధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించగలరు. 1.మీ విలువైన వస్తువులు బంగారం మరియు నగదు బ్యాంక్ లాకర్ లో బద్రపరచండి.మీ యొక్క ఇంటి డోర్ కి సెంట్రల్ లాకింగ్ వాడండి. 2.సుదూర ప్రాంతాలకు వెళ్లే పట్టణ మరియు గ్రామంలోని ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలియజేస్తే అక్కడ పోలీస్ వారు నిఘా ఏర్పాటు చేయవచ్చు. 3 మీ యొక్క ఇంటికి,షాపులు, కాలనీలు,పరిసరాలు,షాపింగ్ మాల్స్ హై క్యాలిటి కెమెరాలు మరియు రాత్రి వేళల్లో కనిపించే విధంగా (నైట్ విజన్) కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి 4.పనిచేయని సి.సి.టి.వి కెమెరాలను పునరుద్ధించుకోవాలి.వాటికి సుమారు ఒక నెల పాటు రికార్డ్ ఉండే అయ్యే విధంగా డివిఆర్ లు ఏర్పాటు చేసుకోవాలి. 5.మీకు ఎవరిపైన అనుమానం ఉన్న,అపరిచిత వ్యక్తులు సమాచారం తెలిసిన సంబంధిత పోలీస్ వారికి వెంటనే తెలియచేయాలి. 6.నేరస్థులు దొంగతనం చేయుటకు ఉపయోగించే వస్తువులు అనగా ఇనుప రాడ్లు,స్ర్కూ డ్రైవర్ లాంటి ఇతర పరికరాలను దొంగలకు కనపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. 7.మీ యొక్క నివాస స్థలాలు కాలనీలకు దూరంగా ఉన్నట్లయితే తప్పని సరిగా సీసీటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి మరియు పగలు వేళలో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి వెంటనే సమాచారం ఇవ్వాలి. 8.మీ ఇంటి నుండి ఎక్కువ రోజులు దూరంగా ఉండాల్సి వస్తే మి ఇంటి సమాచారాన్ని ఇరుగు పొరుగు వారి నుండి తెలుసుకోవాలి. 9.మీ ఇంటి వద్ద వృద్ధులు,మహిళలు,పిల్లల ఉన్న సమయంలో "అపరిచితులు" వచ్చి చెప్పే సమాచారం నమ్మకండి. 10.మీ కాలనీల వాసులు " గస్తీ" తిరగడానికి కనీసం 2540 సంవత్సరాల లోపు తెలివైన, నమ్మకమైన వ్యక్తులను మాత్రమే సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలి. 11.ఏప్పటికప్పుడు పోలీస్ వారికి అనుమానితుల మీద మరియు దొంగతనాలపై సమాచారం అందించి పోలీస్ వారికి సహకరించండి. 12.మీ సమీప పోలీస్ స్టేషన్ల యొక్క సేవలను మరియు డయల్ 100 ను సద్వినియోగం చేసుకొని దొంగతనాలు నివారణకు సహకరించగలరు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం

పురిటి నొప్పులతో ఆసుపత్రికి వస్తే ఆలస్యం చేసి మగ పసికందును బలిగొన్న డాక్టర్లు

పేదలు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే చులకనగా చూస్తూ వైద్యం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఉన్నత అధికారులు





**దేవరకొండ, జనవరి 08, ప్రభాతవార్త:** బుక్కెడు బువ్వ కోసం కష్టపడి పనిచేసి తమ కుటుంబాన్ని పోషించుకోవడానికి ఎన్నో కష్టాలు పడుతుంటారు పేద ప్రజలు అలాంటి పేద ప్రజలకు తినడానికి బుక్కెడు బువ్వ దొరికితే చాలు అని సంతోషపడతారు. వివిధ గ్రామాల పేదలు వైద్య నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడానికి సంతోషపడతారు. కానీ ఆస్పత్రిలో వైద్యులు సమయ పాలన పాటించారు. ఒక్కో వైద్యునికి ఒక్కో ప్రైవేట్ ఆస్పత్రి ఉంటుంది. ఆ వైద్యునికి ప్రవేట్ ఆస్పత్రిలో వచ్చే ఆదాయం పైన ఆలో చించడం మొదలుపెట్టి ప్రభుత్వాసుపత్రిలో పేదలకు వైద్యం చేసే విషయాన్ని పూర్తిగా మరచి నిర్లక్షయంగా వ్యవహరిస్తూ వారి ప్రాణాలను బలి తీసుకుంటారు. కొంతమంది దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి అంటే జంకుతున్నారు. ఆ ఆసుపత్రి వ్యవహారం తెలియక మారుమూల గ్రామాల ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లే స్తోమత లేక ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతుంటారు. ఈ క్రమంలో బుధవారం మండలంలోని మర్రి చెట్టు తండా కు ఓ గర్భిణీ స్త్రీ మంగళవారం మధ్యాహ్నం పురిటి నొప్పులతో పట్టణంలో ఉన్న స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. ఆ గర్భిణి స్త్రీని అనేక ఇబ్బందులు పెట్టి నార్మల్ డెలివరీ చేస్తామని ఆలస్యం చేసి చివరికి సిజేరియన్ నేపంతో శిశువు తల, మెడకు తీవ్ర గాయాలు చేయడంతో చనిపోయారని బంధువులు ఆరోపించారు. ప్రసవ సమయంలో శిశువును బయటకు తీసే సమయంలో నిర్లక్షయంగా వ్యవహరించడంతో మగ శిశువు మృతి చెందాడని బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందుగానే ప్రసవ సమయంలోనే శిశువు చనిపోయాడని గ్రహించిన డాక్టర్ ఏం చేయాలో తెలియక హైదరాబాద్ తీసుకువెళ్లాలని చెప్పడంతో వెంటనే కుటుంబ సభ్యులు హైదరాబాద్ తీసుకుపోవడంతో ఎప్పుడో మృతి చెందాడని అక్కడ డాక్టర్లు నిర్ధారించడంతో కన్నీరు మున్నీరు అయినట్లు తెలిపారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ నిర్వాకం కారణంగానే మగ శిశు చనిపోయాడని డాక్టర్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్ చేశారు. ఈ ఘటన దేవరకొండ పట్టణంలో బుధవారం కలకలం రేపింది. ఆసుపత్రికి వచ్చే రోగులు మృతి చెందిన మగ శిశువును చూసి బాధపడ్డారు. ఈ ఆస్పత్రిలో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయని ఈ విషయంపై పలు వురు విమర్శిస్తున్నారు. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో డాక్టర్లు విధుల పట్ల నిర్లక్షయంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని కొంతమంది చర్చించుకోవడం గమనార్హం. ప్రభుత్వాలు మారిన ప్రజల బతుకులు మాత్రం మారలేదు.

### వైద్యుల నిర్లక్ష్యంతోనే మగ శిశు మృతి

### సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందు నాయక్



నవజాత మగ శిశువు మరణానికి వైద్యుల నిర్లక్షయమే కారణమని వైద్యులపై క్రిమినల్ కేసులు పెట్టి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకోలేక పేదలు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటే వైద్యులు నిర్లక్షయంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. చనిపోయిన మగ శిశువు కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## నల్లగొండ




# డిజిటల్ అరెస్టు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 8*



సైబర్ జాగృక్త దివాస్ కార్యక్రమంలో భాగంగా గిబిదిళీతీ డైరెక్టర్ శిఖ గోయల్ ఐ.పి.ఎస్ ఆదేశానుసారం జిల్లా శీశి ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో డిజిటల్ అరెస్టు నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువగా డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ మోసాలు జరుగుతున్నాయి.మోసం జరిగే విధానం డిజిటల్ అరెస్ట్ అనే మోసం ఇటీవల దేశంలో పెద్ద ఆర్థిక నేరం గా మారింది. వాట్సాప్, స్కైప్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్స్ ద్వారా ఈ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి.మోసగాళ్ళు బాధితులకి వీడియో కాల్ చేసి, ప్రభుత్వ దర్యాప్తు సంస్థల అధికారులుగా నటిస్తారు.ఇటువంటి సందర్భాల్లో వ్యక్తి లేదా వారి సన్నిహిత కుటుంబ సభ్యులు మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా మనీలాండరింగ్ వంటి నేర కార్యకలాపాలలో పాలుపంచుకున్నారని, అందువల్ల వారిని వీడియో కాల్ ల ద్వారా అరెస్టు చేస్తున్నామని తప్పుగా చెబుతారు.డిజిటల్ అరెస్ట్ లో భాగంగా మీ పేరు మీద డ్రగ్స్, తప్పుడు పాస్పోర్టులు, నిషేధిత వస్తువులు వచ్చినట్టుగా చెబుతారు. ఒకవేళ మీరు అసలు నేను ఎలాంటివి ఆర్డర్ పెట్టలేదు అని వారితో చెప్పినా, వినరు.మీపై ఎఫ్ఐఆర్లు నమోదయింది అరెస్టు వారెంట్ ఇష్యూ ఆయనది అని నకిలీ పత్రాలను చూపించి మోసగాళ్లు బాధితులను బెదిరిస్తారు. చట్టపరంగా చిక్కుల్లో పడతారని మీకు చెబుతారు. ఈ విషయాన్ని మీరు నమ్మేలా చేస్తారు.అరెస్టులు శిక్షల పడకుండా ఉండేందుకు బాధితులు బ్యాంక్ ఖాతాల నుంచి మోసగాల బ్యాంక్ ఖాతాలకు నగదు బదిలీ చేయించు కుంటారు.జాగ్రత్త సూచనలుప్రభుత్వ సంస్థలు లేదా అధికారులు గాని బెదిరించటం, భయపెట్టడం చేయరు. వీడియో కాల్ల ద్వారా అరెస్టులు చేయరు. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఇలాంటి మోసాలను నమ్మకూడదు.అటువంటి కాల్స్ వస్తే నమ్మకండి, భయ పడకండి. ముఖ్యంగా మీ వ్యక్తిగత వివరాలను చెప్పకండిసైబర్ క్రైమ్ నందు లేదా 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి రిపోర్ట్ చెయ్యండి

# నేడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే , ఎంపీ పర్యటన



**దేవరకొండ, జనవరి 08, ప్రభాత వార్త:** నియోజకవర్గంలో వివిధ మండలాలలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి నేడు పర్యటించ నున్నారు. ఉదయం 9.30 గంటలకు డిండి మండల కేంద్రంలో అంగడి బజార్ లో సెంట్రల్ లైటింగ్ తో కూడిన రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన, అలాగే తహసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, స్త్రీ నిధి, మత్స్య శాఖల ద్వారా సబ్సిడీతో ఏర్పాటు చేసిన సంచార చేపల విక్రయ వాహనం పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. 11.00 గంటలకు చందంపేట మండలంలో డిండి పిడబ్ల్యుడి రోడ్డు నుంచి వీరన్న గూడెం వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. 11.30 గంటలకు నేరేడు గొమ్ము మండలంలోని తిమ్మాపురం గ్రామం నుండి షాకెల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన, 12.00 గంటలకు నేరేడుగొమ్ము మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనుల శంకుస్థాపన, రోడ్డు విస్తరణ పనుల శంకుస్థాపన ,1.00 గంటలకు పెద్ద మునిగల్ రోడ్డు విస్తరణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, సకాలంలో రాగలరని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు,

## మహాశివరాత్రి మేళ్లచెరువు జాతర ఏర్పాట్ల గురించి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మేళ్లచెరువు జనవరి 8 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో బుధవారం జరిగిన మహా శివరాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవముల, బ్రహ్మోత్సవములు 5 రోజుల తిరునాళ్ల జాతర ఏర్పాట్ల గురించి జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ 5 రోజులబ్రహ్మోత ్సముల జాతర కార్యక్రమాల్లో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అభివృద్ధి కార్యక్రమాలకు కావలసిన నిధుల గురించి వెంటనే అంచనా నివేదికలు తయారు చేసి తనకు అందజేయాలని అన్ని శాఖల అధికారులను కోరారు. ఆలయ ప్రాంగణంలో, పరిసరాల్లో పరిశుభ్రతకు, క్యూలైన్లకు, త్రాగునీటి సౌకర్యానికి, విద్యుత్ సరఫరాకు, వైద్య సౌకర్యమునకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. భారీ సంఖ్యలో వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని సరిపడా మల,మూత్రశాలలు ఏర్పాటు చేయాలని, ఆర్టీసి బస్సులను అధిక సంఖ్యలో ఏర్పాటుచేయా లని, వైద్య అంబులెన్స్‌లు, అగ్ని మాపక ఫైరింజన్లు సిద్ధంగా ఉండాలని అన్నారు. లక్షలాది మంది పాల్గొనే ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాల వద్ద, రాష్ట్ర స్థాయి ఆటల పోటీల వద్ద ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని, సమీపంలో గల తిరుమల తిరుపతి కళ్యాణ మండపంను పరిశుభ్రపరచాలని, మేళ్లచెరువు నుంచి కోదాడ రహదారిలో కందిబండ వద్ద కూలిపోయిన పెద్ద బ్రిడ్జిల వద్ద డైవర్షన్ రోడ్లను భారీ స్థాయిలో పెంచాలని, స్థానిక పరిశ్రమలవారు జాతర ఏర్పాట్లకు సహకరించాలని, అన్ని శాఖల ఉద్యోగులు, అధికారులు, దేవాదాయశాఖ వారు భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు, జాతర విజయవంతం అయ్యేందుకు ప్రతినిత్యం శ్రద్ద చూపాల ని కోరారు. అన్ని శాఖల అధికారులతో జాతర ఏర్పాట్ల గురించి 4 గంటల పాటు సుదీర్ఘంగా చర్చించి పలు సలహాలు, సూచనలు చేశారు. ముందుగా జిల్లా కలె క్టర్‌కు ఆలయ



ప్రాంగణంలో ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. తదుపరి గర్భాలయంలో శ్రీస్వయంభు శివలింగమును కలెక్టర్ దర్శించుకున్నారు. అభిషేకంలో పాల్గొని హారతులను స్వీకరించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు,డిసివో గజవెల్లి శ్రీనివాస్‌రా వు,తహ సిల్దార్‌జ్యోతి,ఎంపి డివో ఖాజా అజ్గర్ అలీ,సిఐ రజితారెడ్డి,ఎస్ఐ పరమేష్,ఆర్టీసి డిఎం శ్రీహర్ష,నాగిరెడ్డి,ఆర్అండ్‌బి అధికారులు సీతారామయ్య,రమేష్,సతీష్,ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు శ్రీనివాస రావు,నాగబాబు,అనిల్‌కుమార్,అభినవ్,నరేష్,డ ీఎల్‌పివో యాదగిరి,డిపివో నారాయణరెడ్డి,మహ్మద్ అబ్దుల్ ఫరీద్,పిఆర్ కోక్యానాయక్,చింతలచెరువు గోపిఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ జయమనోహరి,డాక్టర్ సీతామహాలక్ష్మి,వినోద్‌కుమార్,విద్యుత్ ఏఈ రచ్చ వెంకటేశ్వరరెడ్డి,ఎన్‌ఎస్పీ శ్రీనివాస్,ఆల య చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,ఓరుగంటి నర్సింహ రావు,కమతం శ్రీనివాసరావు,కాకునూరు భా స్కర్‌రెడ్డి, గోవిందరెడ్డి,కొట్టె సైదేశ్వర రావు,రామచంద్రరావు,శ్రీ నివాసరెడ్డి,సత్యనారాయణరెడ్డి,చందర్‌రావు,శంభయ్య,నాగిరెడ్డి,వెంకటేశ్వరరావు,కూన్‌రెడ్డికొండారెడ్డి,లం కెల నర్సింహారెడ్డితోపాటు అన్నిశాఖల ఉద్యోగులు, సిబ్బంది,ధర్మకర్తలు,జాతర కమిటీల సభ్యులు,గ్రామపెద్దలు,స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేనేత సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### -భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

#### -చేనేత టై అండ్ డై అసోసియేషన్ 47వ వార్షికోత్సవ మహాసభ

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

చేనేత సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం పోచంపల్లి చేనేత టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం 47వ వార్షికోత్సవ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నం పెట్టే రైతన్న తో పాటు బట్ట నేసే నేత కార్మికుడి కళ గొప్పదని ఆయన అన్నారు. చేనేత కార్మికుల కళా నైపుణ్యం వారి పనితీరు అద్భుతం అని కొనియాడారు. చేనేత సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. చేనేత సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా డూప్లికేట్ ఇక్కత్ చీరలను అరికట్టేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో వార్షిక లావాదేవీలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, హ్యాండ్లూమ్ బోర్డు మాజీ డైరెక్టర్ కర్నాటి ధనంజయ, మాజీ



ఎంపీపీ బడుగు దానయ్య, రాష్ట్ర చేనేత నాయకులు తడక వెంకటేశం, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, మాజీ ఆప్కో డైరెక్టర్ గర్దాసు బాలయ్య, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ , టై అండ్ డై మాజీ అధ్యక్షులు తడక రమేష్, భారత వాసుదేవ్ ,సీత సత్యనారాయణ, కస్తూరి సుదర్శన్ ,తడక యాదగిరి, సురపల్లి రవీందర్, రాపోలు శ్రీనివాస్, అంకం పాండు ,గంజి యుగంధర్ , అంకం మురళి,టై అండ్ డై అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముస్కూరి నరసింహ, గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజు,ఉపాధ్యక్షులు ఈపూరి ముత్యాలు, కుడికాల రామ్ నరసింహ, సహాయ కార్యదర్శిలు గంజి బాలరాజు, వనం దశరథ, సీతా సుధాకర్, కోశాధికారి మంగళపల్లి రమేష్, కార్యవర్గ సభ్యులు వనం శంకర్, సీత భవాని శంకర్, కడివేరు సత్యనారాయణ, కందగట్ల శంకరయ్య, రచ్చ భాస్కర్, సీత కృష్ణ, నామాల శ్రీనివాస్, వేముల నరేష్, కడవేరు భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ ఎస్. శ్రీనివాస్

నేరేడుచర్ల,జనవరి ప్రభాతవార్త8

రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, లేదంటే వారి వలలో పడి మోసపోయే ప్రమాదం ఉందని జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ అన్నారు. బుధవారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్, డ్రగ్స్, నిర్మూలనకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ. మీ బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డు, వివరాలను ఇతరులకు తెలపవద్దని అన్నారు. ప్రతి రోజు ఫోన్లలో ఏదో ఒక రకంగా మోసం చేయడం కోసం సైబర్ నేరగాళ్లు ఏదో ఒకటి ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దని, మెసేజ్ ల రూపంలో వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు. పేస్ బుక్, ట్విట్టర్లు, ఇన్స్టాగ్రాంలలో మీ కుటుంబ సభ్యులకు సంబంధించిన ఫోటోల ను ఉంచకూడదన్నారు. ఏదైన సైబర్ మోసానికి గురి అవుతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఏవరైన వేదిప్పులకు గురి చేస్తే వెంటనే 100కి సమాచారం అందించాలని సూచించారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దన్నారు. గంజాయి, మత్తుమందులకు సంబంధించిన మాచారం ఎవరికైనా తెలిస్తే పోలీస్లలకు సమాచారం అందించాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దన్నారు.ఈ కార్యక్యంలో హుజూర్ నగర్ సీఐ చరమందరాజు, నేరేడుచర్ల ఎస్సై రవిందర్ నాయక్, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, అద్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం.

ఆలేరు, జనవరి 8 ప్రభాతవార్త




గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ దేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామం వాగు లో మూడు కోట్ల 46 లక్షల 60 వేల రూపాయలు చెక్ డ్యామ్ నిర్మాణం, జాతీయ ఉపాధి హామీ పథకం కింద 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు, ఆలేరు పట్టణం లో 50 లక్షల రూపాయల నిధులతో మహిళా శక్తి భవనం, 5 లక్షలు ఇందిరమ్మ ఇల్లు డెమో నిర్మాణం, గుండ్ల గూడెం 5 లక్షలు సీసీ రోడ్డు, టంగుటూరు 10 లక్షలు సీసీ రోడ్డు, శారజీపేట 10 లక్షలు రూపాయలు నిధులతో సీసీ రోడ్డు, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 3కోట్ల46 లక్షల 60 వేల నిధులతో ఈ చెక్ డ్యామ్ నిర్మాణం చేయడం జరుగుతుందని,ఈ చెక్ డ్యామ్ వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.గంధమల్ల నుండి మరోసారి రైతులకోసం నీటి ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ నుంచి రైతులకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. అవసరమయ్యే లబ్ధిదారులకు రేషన్ కార్డు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గందమాల అశోక్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మహిళా జిల్లా అధ్యక్షులు నీలం పద్మ, మాజీ సర్పంచ్ దుసరి అంజయ్య, మురళి, ముదిగొండ శ్రీకాంత్, సుంకరి విక్రమ్, అంగడి ఆంజనేయులు,జహంగీర్, కర్రే అజయ్, రమేష్, విజేందర్ రెడ్డి, వట్టిపల్లి శ్రీనివాస్, తుంగ కుమార్, గందమాల నవీన్, తదితరులు పాల్గొన్నారు

## శతచండీయాగంతో లోకకళ్యాణం

### హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ భారతి

ఆలేరు జనవరి 8 ప్రభాతవార్త





శ్రీమాతాపిత్రు గోక్షేత్రంలో శతచండీ యాగం ప్రారంభం శత చండీయాగంతో లోకకళ్యాణం జరుగుతుందని, సమస్త దోషాలు తొలగిపోతాయని హంపి పీఠాధిపతి, జగద్గురువులు శ్రీ విద్యారణ్య భారతి స్వామి అన్నారు. బుధవారం కొలనుపాకలోని శ్రీ మాతా పిత్రు గోక్షేత్రంలో చతురాయతన సహిత శత చండీయాగాన్ని ఆయన ఆంకురార్పణ చేసి ప్రారంభించారు. బ్రహ్మశ్రీ పులి సీతారామ శర్మ ఆధ్వర్యంలో 16 మంది రుత్వికులతో 5 రోజుల పాటు జరిగే శతచండీ యాగంలో హైదరాబాద్ పాటు తెలుగురాష్ట్రాలకు చెందిన పలువురు భక్తులతో పాటు ప్రవాసభారతీయులు కూడా పాల్గొన్నారు. మొదటి రోజు యాగంలో భాగంగా చండీ పారాయణ, సహస్రమోదక గణపతి హోమం, లక్ష కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం జరిగే యాగంలో సుదర్శన హోమం, లక్ష్మీనారసింహ హోమం, పవమాన హోమంతో పాటు చండీ పారాయణ జరుగుతుందని శ్రీ మాతా పిత్రు గోక్షేత్రం సారథి బిజుమళ్ల బిందుమాధవ శర్మ సిద్ధాంతి తెలిపారు. వీటితో పాటు నిత్యం లక్ష కుం కుమార్చన, అన్నప్రసాద వితరణ జరుగుతుందని ఆయన అన్నారు

## ట్రాఫిక్ నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు అవసరం

*మిర్యాలగూడ, జనవరి 8 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్‌కాలనీకి వెళ్లే రాఘవ థియేట్ నుండి అంజనేయస్వామి, శివాలయం మీదుగా ఖమ్మం రోడ్‌లోనిసబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిపై అధిక రద్దీ దృష్ట్యా స్పీడ్‌బ్రేకర్లు అవసరమని మిర్యాలగూడ పట్టణంలోని 36వవార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అబ్దుల్లా అన్నారు. తన సొంత ఖర్చులతో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా బుధవారం నిత్యం ప్రయాణించేప్రయాణికులతో పాటు వాహనదారుల రద్దీ తట్టుకునేందుకు ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయడం అభినందనీయమనిస్థానికులు తెలిపారు. ఈ రహదారిలోనే డాక్టర్స్ కాలనీకి వెళ్లడంతో పాటు, పాఠశాలలు, వ్యాపార సముదాయాలు ఉండడంతో స్పీడ్



బ్రేకర్అవశ్యకత చాలా ఉందని పలువురు పేర్కొంటున్నారు. అనంతరం అబ్దుల్లాను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## రైతులు పిఏసిఎస్‌లో ఉన్న ఎరువులను,విత్తనాలను వినియోగించుకోవాలి

*మాడుగులపల్లి జనవరి 08 ప్రభాతవార్త*



: ఉమ్మడి వేములపల్లి మండలంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్)లో అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలను రైతులు వినియోగించుకోగలరని వేములపల్లి (పిఏసిఎస్) చైర్మన్ జడ రాములు యాదవ్ కోరారు. రైతులు తమ తమ ఆధార్ కార్డు, భూమి పట్టాపాస్ బుక్ జీరాక్స్ లను వెంట తెచ్చుకొనిఎరువులు, విత్తనాలను తీసుకోగలరన్నారు.ఎరువుల వివరాలు,, 1) యూరియా రేటు రూ.266 డిఏపి రూ.1350, స్పిక్ 20:20:20 013,1160, ఐ పి ఎల్ 20:20:013 రూ. 1090, 14:35:14 రూ.1700, ఫోటాష్ (ఎమ్ ఓ పి ) రూ.1550, జిప్స్ మ్ రూ.400 గాను, విత్తనాలు ఎమ్ టీ యు 1010(25 కిలోలు )రూ. 995,కే ఎన్ ఎమ్ 118 (25 కిలోలు రూ.995 రూపాయలు ధర ఉన్నట్లు గాను, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

## దాడులకు భయపడే ప్రసక్తే లేదు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జాన్ రెడ్డి

*మాడుగులపల్లి, జనవరి 08 ప్రభాతవార్త*

: బి జె పి రాష్ట్ర పార్టీ కార్యాలయం ముందు, కాంగ్రెస్, కార్యకర్తలు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కు చెందిన కొందరు నాయకులు బి జె పి కార్యాలయం, బీజేపీ నాయకులపై, గుండాల లాగా రౌడీలా లాగా కర్రలతో, రాళ్ళతో దాడిచేసి బీజేపీ కార్యకర్తల తలలు పగల కొట్టిన కాంగ్రెస్ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇట్టి చర్యలపై పోలీసుల తీరు సరైనది కాదని అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, బీజేపీ మాడుగులపల్లి మండల ప్రధాన కార్యదర్శి జాన్ రెడ్డి మాట్లాడారు.

## నూతన తహసీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలసిన కాంగ్రెస్ నాయకులు

*మాడుగులపల్లి, జనవరి 08 ప్రభాత వార్త:*

మాడుగులపల్లి మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ సురేష్‌కుమార్‌ను మాడుగులపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ నల్లగొండ కు బదిలీపై వెళ్లగా ఆమె స్థానంలో అడవిదేవులపల్లి లో విధులు నిర్వర్తించిన ఎస్ సురేష్ మాడుగులపల్లి తహసీల్దార్ గా బుధవారం నాడు బాధ్యతలు చేపట్టగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, సైదిరెడ్డి, కట్టా సిద్దార్ధ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మంత్రాల వెంకట్ రెడ్డి, మొదలగువారున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, భూ రికార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే, రైతులు తమ దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని, భూ సమస్యలపై రైతులకు అన్ని ప్రభుత్వ పనిదినాలలో అందుబాటులో ఉంటానని రైతులు వారి సమస్యలపై నేరుగా తమను కలవవచ్చునని తెలిపారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

### -తెలంగాణ గోల్డ్‌కప్ పోస్టర్‌ను అవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, జనవరి 8 ప్రభాతవార్త*



క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు.బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ గోల్డ్‌కప్-2025 ఈనెల 15 నుండి జరగనున్న పోస్టర్‌ను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కోచ్ కావలి వెంకన్నతో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు యువతలో స్నేహాభావాన్ని కలగజేస్తూ పోటీతత్వం, క్రమశిక్షణను పెంపొందిస్తాయని, ఈ అవకాశాన్ని గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, గణేష్, పోతుల నరేందర్, తీపిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా తాటి మొద్దులు వేసి రైతుల నిరసన

*మాడుగులపల్లి, జనవరి 08 ప్రభాతవార్త*



. మాడుగులపల్లి మండలంలోని ధర్మపురం గ్రామానికి చెందిన రైతులు అదే గ్రామానికి చెందిన మొగుళ్ళ రాములు అనే రైతు, (ఎస్ఎల్‌బిసి) 24 కాలువ ద్వారా చెరువును నింపి ఆ నీటి ద్వారా వ్యవసాయ సాగుకు నీటిని ఉపయోగించుకునే క్రమంలో కాలువ ద్వారా నీరు రాకుండా, కాలువను పునరిద్దరించకుండా అడ్డు పడుతున్నాడని అందుకు నిరసనగా తోటి రైతులు కాన్నేకల్, ముషం పల్లి రోడ్డుపై తాటిమోద్దులను అడ్డంగా వేసి నిరసన తెలుపిన రైతులు, అట్టి రైతుపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## గడ్డం జాన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

*మాడుగులపల్లి, జనవరి 08 ప్రభాతవార్త*

.మాడుగుల పల్లి మండలంలోని,కొత్తగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన (మాజీ ఉప సర్పంచ్ )గడ్డం జాన్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని అయన చిత్ర పటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డే సైది రెడ్డి,మంత్రాల వెంకట్ రెడ్డి,కట్ట శ్రీనివాస్ రెడ్డి (మాజీ సర్పంచ్ ఇందుగుల), కట్ట వెంకట్ రెడ్డి (పల్లి), శశిధర్ రెడ్డి,నాగరాజు (కొత్తగూడెం మాజీ సర్పంచ్),ఇటికాల నాగిరెడ్డి, కట్టా గణేష్ రెడ్డి,కట్ట రవితేజ రెడ్డి ,కోలగట్ల సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుపల్లిలో ప్రత్యేక పశు వైద్య శిబిరం ఏర్పాటు

*మాడుగులపల్లి, జనవరి 08 ప్రభాతవార్త*

:మాడుగులపల్లి మండలంలో పశువైద్య పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పాడి, పశువులకు తలపెట్టిన ప్రత్యేక పశువైద్య శిభిరంలో 80 పశువులకు, గర్భకోశచికిత్స లు నిర్వహించినట్లు, రైతుల పాడి, పశువుల పెంపకం పై, వాటి యాజమాన్య పద్ధతులపైన, అవగాహన కల్పించినట్లు , అందులో భాగంగా సుమారు 30 దూడలకు నట్టల నివారణకు మందులను పంపిణి చేసినట్లు, మాడుగులపల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పశువైద్య అధికారులు డా, సాయి రామ్, డా. మేగ్యా నాయక్, డా, విక్రమ్ రెడ్డి, డా. యశ్వంత్ పశువవైద్య సహాయకులు శ్రీలత, జమున, రవి, శోభన్ రెడ్డి రైతులు మొదలగువారు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## దాడిని నిరసిస్తూ..కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం

*మిర్యాలగూడ, జనవరి 8 ప్రభాతవార్త*



భాజపా రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ బుధవారం మిర్యాలగూడ బిజెపిన నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబ బొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నియోజవర్గ ఇంచార్జి సాధినేని శ్రీనివాస్‌రావు, పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డిలు మాట్లాడుతూ పార్టీ కార్యాలయంపైదాడి హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనపర్తి సత్యప్రసాద్, నాయకులు బంటు సైదులు, ఎడ్ల రమేష్, పెద్దబోయిన వెంకటరమణ,సజ్జల నాగిరెడ్డి, మోర్చా రాష్ట్ర నాయకురాలు కొండేటి సరిత, పురుషోత్తంరెడ్డి, చల్లమళ్ల సీతారాంరెడ్డి, జవ్వాజి సత్యనారాయణయాదవ్,బంటు గిరి, చిలుకూరు శ్యామ్, మేడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ధనుర్మాస వేడుకల్లో మహిళలు ప్రత్యేక పూజలు

*మిర్యాలగూడ, జనవరి 8 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణ శివారు రైల్వేకాలనీలో శ్రీసాయి దత్త అశ్రమంలోని శ్రీ అష్టలక్ష్మి మం దిరంలో బుధవారం ధను ర్మాస వేడుకల్లోభాగంగా మంగళశాసన పాశురం నిర్వహించారు. మహి ళలు హారతులతో తరలి వచ్చి అలయ పరిసరాల్లో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి తిరు ప్పావై పారాయణ చేశారు. అనంతరం భక్తులకుతీర్ధప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో అలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్య క్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకీరాముడు, శ్రీనివాసబాబు, విక్రమ్, పద్మ,భవాని, కళ్యాణి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి మహోత్సవానికి సబ్ కలెక్టర్‌కు అహ్వానం

*మిర్యాలగూడ, జనవరి 8 ప్రభాతవార్త*




మిర్యాలగూడ పట్టణం గీతావ మందిర్‌లో గల శ్రీ రుక్మిణి సత్య భామ సమేత శ్రీకృష్ణ దేవస్థానంలో అధ్య యనోత్సవ సహిత ధను ర్మాస మహోత్సవాలు ఈనెల 10న వైకుం ఠ ఏకాదశి పూజలో పాల్గొనాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారా యణ్అమిత్‌కు అహ్వాన పత్రికను అలయ కమిటి అధ్యక్షులు డాక్టర్ బండారు కుశలయ్య, సభ్యులు యాదగిరి, ప్రసాద్‌లు బుధవారం అందజేశారు.

## ఎస్సిలలో ఏబీసీడీ వర్గీకరణకు జర్నలిస్టుల మద్దతు

*మాడుగులపల్లి, జనవరి 08 ప్రభాత వార్త.*

తెలంగాణ రాష్ట్రంలోఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయించుకోవడం కోసం మాదిగల తో పాటు అన్ని సామాజిక వర్గాలు మనకు మద్దతుగా, తోడుగా కదిలాయి.ఇక మిగిలింది జర్నలిస్టులు మాత్రమే అయితే జనవరి 10 న హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు కూడా మాదిగలకు అండగా, తోడుగా నిలిచేందుకు సమాయత్తమవుతున్న ఇలాంటి పరిస్థితులలో సమాజంపై ఎంతో కొంత అవగాహన కలిగి ఉన్న మాదిగ జర్నలిస్టులు కదలక పోతే జాతికి తీరని నష్టం జరిగే అవకాశం ఉంది. కాబట్టి ప్రతి జర్నలిస్టు మన సొంత కార్యక్రమంగా భావించి జనవరి 10 న జరిగే ఈ సమావేశానికి ప్రతిఒక్క మాదిగ జర్నలిస్ట్ తప్పక హాజరు కావాలని పేరు పేరునా విజ్ఞప్తి చేస్తున్న, మీ (ఎమ్‌జెఎఫ్) మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ మాడుగులపల్లి మండల ఉపాధ్యక్షుడు చిట్యాల సురేందర్ మాదిగ, మండల జర్నలిస్ట్ మిత్రులను కోరారు

# శిశు సంక్షేమనికి అధిక ప్రాధాన్యం

నాగారం జనవరి 08 ప్రభాతవా

శిశు సంక్షేమనికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో మహాత్మగాంధీ ఉపాధి హామీ నిధులతో మంజూరు అయిన పన్నెండు లక్షల వ్యయంతో నిర్మించాబడే అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో విద్య అభివృద్ధికి పెద్ద పిటా వేస్తుందాన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం బిక్కెరు వాగులో చెక్ డ్యామ్ ల నిర్మాణం రైతు భరోసా రెండు లక్షల రుణ మాపి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందాన్నారు. రైతుల కోసం ఎస్ ఆర్ ఎస్ పి కాలువల ద్వారా నీటిని విడుదల చేసిందాన్నారు గ్రామాల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందాన్నారు. త్వరలో పెదప్రజలకి రేషన్ కార్డులను



అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మండల అధ్యక్షుడు తోడుసు లింగయ్య జిల్లా నాయకులు కడియం పరమేష్ పానుగంటి నరసింహారెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్ ఇంద్రసేనారెడ్డి ఎలమకంటి సోమయ్య బండగొర్ల జనార్ధన్ బోయిని లింగమల్లు నాతి వీరమల్లు జాజుల వీరయ్య కన్నెబోయిన వెంకట భిక్షం పాశం యాదవ రెడ్డి జక్కలి నరేష్ బయ్యం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణమలిదశ ఉద్యమకారుల పాదయాత్రను విజయవంతం చేయాలి

తుంగతుర్తి.జనవరి.8. ప్రభాతవార్త

తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు ఎలగందుల మల్లేశం నేత. స్వర్గం మల్లయ్యఅన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 19 కొత్తగూడెం మారోజు వీరన్న స్తూపం నుండి హైదరాబాదుకు పాదయాత్ర చేయడం



జరుగుతుందని తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు గతంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు చిన్న రామ్మూర్తి. బెడిద రాములు. కంచర్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు

# రైతు శ్రేయస్సు కోసం రైతు సేవా సహకార సంఘం పనిచేస్తుంది

తుంగతుర్తి జనవరి 8. ప్రభాతవార్త

రైతు శ్రేయస్సు కోసం రైతు సేవసేసహకార సంఘం పనిచేస్తుందని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో సొసైటీ గణనీయమైన అభివృద్ధి సాధించిందని 25 కోట్ల టర్న్ అవర్ తో సొసైటీ ముందంజలో ఉందనిఅన్నారు గతంలో సొసైటీలో 5500 మంది సభ్యులు ఉంటే తాము వచ్చిన తర్వాత అట్టి సంఖ్యను 6336 మంది సభ్యులను పెంచామని అంటే 900 మంది సభ్యులను కొత్తగా సొసైటీలో చేర్పించుకున్నామని తెలిపారు. గతంలో సొసైటీలో మూడు కోట్ల క్రాఫ్ లోన్స్ ఉంటే తాము వచ్చిన తర్వాత తొమ్మిది కోట్లకు పెంచామని తెలిపారు. రూ. 8కోట్లు ఉన్న సొసైటీ టర్నోవర్ ను ఐదేళ్ల కాలంలో రూ. 25కోట్లకు చేర్చినట్లు తెలిపారు. రైతులకు రుణమాఫీతో పాటు కొత్త రుణాలను అందించినట్లు పేర్కొన్నారు. రైతుల



శ్రేయస్సు కోసం సొసైటీ పనిచేస్తుందని అందులో భాగంగానే రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో వచ్చినట్లు తెలిపారు. పాలకవర్గం సభ్యులు సొసైటీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మోడెం శ్రీలత, డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎలగందుల రామచంద్రు, భిక్షం రెడ్డి, మజీద్, పులుగుజ్జ యాకయ్య, ఈదప్ప, ఎడ్ల మల్లయ్య, రామనర్సమ్మ, పూలమ్మ, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి ఎక్సైజ్ కానిస్టేబుల్ ఆంజనేయులుకు రివార్డ్

తుంగతుర్తి జనవరి 8 ప్రభాతవార్త

తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రావుల ఆంజనేయులు కు జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారుల నుండి 3000 రూపాయల రివార్డు అందుకున్నారు. ఇటీవల తిరుమలగిరి మండలం పరిధిలోని వెలిశాల వద్ద భారీ ఎత్తున అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లంతో పాటు నాటుసారాయి నీ చాకచక్యంగా విధులు నిర్వర్తించి పట్టుకున్నందుకు నల్లగొండ జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా ప్రోహిబిషన్ అధికారి లక్ష్మణ్ నాయక్ చేతుల మీదుగా 3 వేల నగదు రివార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ




విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా జిల్లాలో అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం సారాయిని రూపుమాపేందుకు సిబ్బంది కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సీఐ రజిత, ఎస్సైలు మూర్తి, జయప్రకాష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేత్ర సందర్శనకు వెళ్లిన ఆయిల్ పామ్ రైతులు

.తుంగతుర్తి, జనవరి 08, ప్రభాల్లవార్త

ఆయిల్ పామ్ తోటల సాగులో మెలుకువలు తెలుసుకొనేందుకు తుంగతుర్తి డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందినపలువురు రైతులు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పశ్చిమ గోదావరి జిల్లా లోని అంపా పురం గ్రామ క్షేత్ర సందర్శనకు వెళ్లారు. ఈ మేరకు జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తుంగతుర్తి డివిజన్ పరిధిలోని వివిధమండలాల్లో ఆయిల్ పామ్ తోటల సాగు చేయాలనుకునే రైతులు క్షేత్ర సందర్శకు వెళ్లి ఆయిల్ పామ్ సాగుచేస్తున్న రైతులతో ముఖా ముకి చర్చించారు. ఈసందర్భంగా పంట సాగులో ఉండే కష్టా, నష్టాలు, పంట దిగుబడి, పంటను అమ్ముకునే విధానాన్ని నేరుగా గతంలో వేసిన ఆయిల్ ఫామ్ రైతులనుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంపా పురంలో ఉన్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరిని రైతులు సందర్శించి అక్కడ ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రాంతీయ ఉద్యాన అధికారిని వీ ప్రమిత, పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ జే హరీష్, జూనియర్ మేనేజర్ శశి కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, భద్రాచలం, నాగరాజు, రమేష్ కరుణాకర్ ఏ ఈ ఓ లు సత్యం, సాయిరాజు, శ్రీనివాస్, మోనిక తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.






# ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన

మద్దిరాల/ జనవరి 8 :ప్రభాతవార్త :



రోడ్డు భద్రత మాస ఉత్సవాల భాగంగా బుధవారం నాడు మండల కేంద్రంలో ఎస్సై వీరన్న ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటోలు నడిపేవారు కచ్చితంగా బండి కాగితాలు కలిగి ఉండి డ్రైవింగ్ లైసెన్సులు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఆటోలో అధికంగా ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. అలాగే బైకులు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. ఇట్టి నిబంధనలను ఎవరైనా అతిక్రమించినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ మల్లయ్య, శ్రీనివాస్ ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యాన్ని ఆరపెట్టి మద్దతు ధర పొందండి

. నూతనకల్ జనవరి 8 ప్రభాతవార్త



. ధాన్యాన్ని రైతులు ఆరబెట్టి రాష్ట్ర ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నాడు బుధవారం మండల పరిధిలోని మాచనపల్లి లో ఏర్పాటుచేసిన పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు అనంతరం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశానుసారం గుగులో తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ గుగులోత్ బాలు నాయక్ తల్లి మృతి చెందడంతో ఆ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం దిర్శన పల్లి గ్రామానికి చెందిన గంట అవులయ్య మృతి చెందడ౦తో వారి మృతదేహంపై పార్టీ కండువా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మండల కేంద్రానికి చెందిన సమ్మెటి ఇస్తారి దశదిన కార్యక్రమానికి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కట్ల మల్లారెడ్డి ఉప్పుల పాపయ్య బంటు బద్రి సామా ఉపేందర్ బొల్కా సైదులు పాండవుల లింగయ్య రాచకొండ అయోధ్య బండపల్లి సాగర్ జటంగి గణేష్ యాదవ్ బూ రెడ్డి సంజీవరెడ్డి కందాల దామోదర్ రెడ్డి నెల్లుట్ల మహేష్ బండపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# పలు కుటుంబాలకు పరామర్శ

నూతనకల్ జనవరి 8 ప్రభాతవార్త..

... మండల పరిధిలోని మాచనపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గుగులోత్ బాలునాయక్ తల్లి మృతి చెందడంతో ఆమె మృతదేహంపై తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆమె మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు అనంతరం మండల కేంద్రానికి చెందిన సమ్మెటి ఇస్తారి దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో బండపల్లి సాగర్ గుండాల ముత్యాలు దేవి రెడ్డి వెంకట్ రెడ్డి అనంతుల వెంకన్న గుండాల సతీష్, శ్రీకాంత్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ నెల్లుట్ల మహేష్ బంటు క్రాంతి వీరబోయిన వెంకన్న వీరన్న మల్సూర్ బోల్క సైదులు మోహన్ నాయక్ అశోక్ తదితరులు నివాళులర్పించారు



# టీటీడీ లైజన్ ఆఫీసర్ వేతనం దేవస్థానం నిధుల నుంచి మంజూరుపై పునరాలోచన చేయాలి

*యాదగిరిగుట్ట, జనవరి08,ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం తరపున కాంట్రాక్ట్ ప్రాతిపదికన టీటీడీ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (లైజన్ ఆఫర్) గా నియమించిన సి.గణేష్ కుమార్ కు ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థాన నిధుల వేతనం ఇవ్వడం పట్ల పునరాలోచన చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యకుడు కర్రె వెంకటయ్య కోరారు. బుదవారం సచివాలయంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, బొగ్గులకుంట లోని కార్యాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ శ్రీధర్‌లను వేరు వేరు గా కలసి వినతిపత్రం సమర్పించారు. టీటీడీ లైజన్ ఆఫీసర్‌కు 2 సంవత్సరాల వరకు ప్రతి నెల రూ. లక్ష ఇవ్వాలని లేఖ నెం: ఎ2/3132/2014 గతేడాది డిసెంబర్ 19న ఆర్డర్ వచ్చిందన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం నుంచి జీతం ఇవ్వాలని దేవాదాయ శాఖ కమీషనర్ నుండి ఇచ్చిన ఆర్డర్ కాఫీని వెంటనే ఉపసహరించుకోవాలని కోరారు. గత 70 ఏళ్లలో అధికారంలో ఉన్న టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు యాదగిరిగుట్ట దేవస్థాన ఆదాయానికి గండి కొట్టారని, ఆలయ అభివృద్ధికి ఏనాడు రెండు పార్టీలు ఆలోచన చేయలేదని వాపోయారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తరువాత తొలిసారి అధికారంలోకి వచ్చిన



బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ యాదగిరిగుట్ట ఆలయాన్ని రూ.1200 కోట్లు వెచ్చించి 10 యేండ్లలో ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ ఉన్న అభివృద్ధి పనుల మీద దృష్టి పెట్టకుండా స్వామివారి ఆలయ నిధులను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను ప్రక్కదారి పట్టిచడం నిలుపుదల చేసి, స్థానిక భక్తులచే సమావేశం ఏర్పాటు చేసి, అభివృద్ధి కమిటి వేసి, అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లేరు మాజీ సర్పంచ్ తోటకూర బీరయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, బిసి విభాగం మండల అధ్యక్షుడు కవిడే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఋణమాఫీని పూర్తిగా అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఋణమాఫీని పూర్తిగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు అన్నారు వారు గురువారం రోజున గుర్రం బావి సిపిఎం శాఖ సమావేశానికి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలను ఇచ్చి సంవత్సరం గడుస్తున్న హామీలను పూర్తిగా అమలు చేయలేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎకరాకు 15000 ఇస్తామని ఆమె ఇచ్చి నేడు 12000 రూపాయలు ఇస్తామని నిర్ణయించడం అన్యాయమని అన్నారు స్వామినాథన్ కమిషన్ గుర్తించి రిపోర్టును ప్రభుత్వాల ముందు ఉంచిందన్నారు ప్రభుత్వం లో అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న వర్షాకాలం సీజన్ రైతు భరోసా ఎకరాకు 7500 ఇవ్వకపోవడంతో రైతాంగంలో పలు అనుమానాలు సావిస్తుందని అన్నారు వెంటనే రైతాంగానికి ఎన్నికల ముందు ఇచ్చిన



హామీలలో రైతు ఋణమాఫీని పూర్తిగా అమలు చేసి రైతు భరోసాను రైతు ఖాతాలో జమ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేయాలని వారు ఉన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సామజంగారెడ్డి శాఖ సభ్యులు దయాకర్ రెడ్డి మల్లారెడ్డి సత్తిరెడ్డి సుధాకర్ రెడ్డి పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువ మోర్చా ఆధ్వర్యంలో రాజాపేట లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

*రాజాపేట, జనవరి 8 ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ నిరసనగా మంగళవారం రాష్ట్ర యువ మోర్చ పిలుపు మేరకు రాజపేట యువ మోర్చ అద్యక్షులు మార్క శివ యాదవ్ ఆధ్వర్యంలో రాజాపేట మహాత్మా గాంధీ చౌరస్తా లో రాష్ట్ర ప్రభుత్వ డిస్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సంగెం వేణు, బీమగని శివ, బొమ్మగానీ రవి, వెంకటేష్, గణేష్,నగేష్ సింహాద్రి, బాబు కర్ణకర్ నరేష్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.


యువ మోర్చా ఆధ్వర్యంలో రాజాపేట లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

రాజాపేట, జనవరి 8 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ నిరసనగా మంగళవారం రాష్ట్ర యువ మోర్చ పిలుపు మేరకు రాజపేట యువ మోర్చ అద్యక్షులు మార్క శివ యాదవ్ ఆధ్వర్యంలో రాజాపేట మహాత్మా గాంధీ చౌరస్తా లో రాష్ట్ర ప్రభుత్వ డిస్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సంగెం వేణు, బీమగని శివ, బొమ్మగానీ రవి, వెంకటేష్, గణేష్,నగేష్ సింహాద్రి, బాబు కర్ణకర్ నరేష్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.




# బిజెపి కార్యాలయం పై దాడి . కాంగ్రెస్ పార్టీ వినాశనానికి దారి



*ూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

మున్సిపల్ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద బుధవారం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది, అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షులు డబ్బికార్ సాయిను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది గురవుతున్నారని విమర్శించిన ప్రతి ఒక్కరిపై దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ వినాశనానికి దారి అని తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయం పై దాడి పై పూర్తిగా రేవంత్ రెడ్డి బాధ్యత వహించి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ వ్యక్తం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో చిక్కా కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ సుర్కంటి రంగారెడ్డి, చెరుకు వెంకటేశం, తండా రమేష్, మేకల చొక్కా రెడ్డి ,టౌన్ ప్రధాన కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి బైరు వెంకటేశం, చెరుకు రాము గౌడ్ ,ఒంటెద్దు సత్యం, భారత బాలరాజ్ , ఓబిసి టౌన్ అధ్యక్షుడు గంగాపురం శ్రవణ్, బూతు అధ్యక్షులు జ్ఞానేశ్వర్ సిద్దు, బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, గంగాదేవి విజయ్. బొక్క భగవంతుడు రెడ్డి, దోసపాటి అంజయ్య, ఎర్ర లక్ష్మణ్, భగవాన్, చంద్రహస్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ గూండాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ గూండాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ... బిజెపి స్టేట్ ఆఫీస్ పైన కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాన్ని, పార్టీ ఆఫీస్ పై దాడి చేసి రాళ్లతో కోడిగుడ్లతో కొట్టి మా యొక్క నాయకులను గాయపరచడాన్ని పూర్తిగా తీవ్రంగా ఖండిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ తమ యొక్క యూత్ కాంగ్రెస్ నాయకులకు ఇదే సంస్కారం నేర్పుతోందా అని మండిపడ్డారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని పోలీసులు జోక్యం చేసుకుని సర్దిచెప్పగా ఉపసంహరించుకున్నారు. కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కిషన్ నాయక్, మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శిలు ఆకుల చంద్రమోళి, జిల్లా భానుచందర్ ,గజం సంతోష్ గౌడ్ ,పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులు మందుజు నరేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బోడబుచ్చిబాబు ,సీనియర్ నాయకులు బెలిదే అశోక్ ,మిట్ట వీరేష్ ,ఆలేటి కర్ణ, వాల్మీకి అజయ్ ,పలుగుల సురేష్ ,ఆలేటి శీను ,వంగ శ్రీకాంత్ ,ఆకుల దేవేందర్ ,శివరాత్రి శ్రీశైలం ,కర్రి శ్యామ్ ,సుద గాని శివ ,భోగ అజయ్ శివరాత్రి అనిల్ ,కాదూరి ప్రమోద్ ,తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరీషుని దివ్యవిమాన గోపురానికి బంగారం వితరణ

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో నిర్మిం చనున్న దివ్యవిమాన గోపురానికి బంగారు తాపడం నిమిత్తం బుధవారం చెన్నైకు చెందిన జీఆర్‌టీ గ్రూప్ చైర్మన్ జీ.రాజేంద్రన్ 100 గ్రాముల బంగారాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కర్ రావుకు అందజేశారు.

# వైకుంఠ ఏకాదశికు ఏర్పాట్లు పూర్తి

## -భక్తులందరికి యాదగిరీషుని దర్శకం కలిగిలా కార్యాచరణ

## -దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

ఈ నెల 10వ తేదీన ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ఉదయం 5.15 గంటలకు యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారు ఉత్తర ద్వారం ద్వారా గరుఢ వాహనంపై వేంచేసి భక్తులందరికి దర్శనమివ్వనున్న సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వస్తారనే అంచనా మేరకు తగిన ఏర్పాట్లను పూర్తి చేశామని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీస్వామి వారి ద్వార దర్శనం తిలకించేందుకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం తగిన సదుపాయాలను కల్పించామని, ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని వెల్లడించారు. కావున భక్తులు, స్థానికులు నిర్దేశిత సమయంకు ముందస్తుగానే విచ్చేసి విశేష సంఖ్యలో స్వామి వారిని దర్శించి, తరించి, స్వామి వారి ఆశీసులు పొందాలని కోరారు.

# మలిదశ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి

**జేఏసీ చైర్మన్ రాపోలు నవీన్, బీసీ నేత ధనుంజయనాయుడు**

*నేరేడుచర్ల, జనవరి 8 (ప్రభాతవార్త)*

మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అనేక ఆటుపోట్లకు గురై నేడు ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్న మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ మలిదశ సంఘం చైర్మన్ రాపోలు నవీన్ కుమార్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. మలిదశ ఉద్యమ కారుల పాద యాత్ర రెండవ రోజు బుధవారం నేరేడుచర్ల నుంచి ప్రారంభమైన సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో కూడిన ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని, వయస్సుతో సంబంధం లేకుండా రూ. 25వేల పింఛన్ అందించాలని, అందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు ఇచ్చి రూ.10లక్షల వరకు వైద్య సహాయం అందించాలని కోరారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని పణిగిరి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2100 గృహాల్లో అర్హత కలిగిన ఉద్యమకారులకు 200 ఇండ్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఇంజమూరి రాజేష్, పెరుమాళ్ల సతీష్, తక్కెళ్ళ నాగార్జున, చిలకబాబు, కొమ్మురాజు వెంకట్, రణపంగ సైదులు, రణపంగ శ్రవణ్, ఎండి రఫీ, కొండ హరిబాబు, షేక్. మీర, జానీ, అంజయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు



# సైబర్ నేరాలపై తస్మాత్ జాగ్రత్త

*.చింతలపాలెం ( ప్రభాత వార్త) జనవరి 8:*

సైబర్ నేరాలపై తస్మాత్ జాగ్రత్త అని ఎస్సై అంతిరెడ్డి అన్నారు.. సైబర్ క్రైమ్ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.. ఈ ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు పేట్రేగిపోతున్నారని, ఎప్పటికప్పుడు కొత్త రకం మోసాలకు సైబర్ నేరగాళ్లు పాల్పడుతున్నారన్నారు. దాని బారిన పడిన సైబర్ బాధితుల బ్యాంకు అకౌంట్లను ఖాళీ చేస్తున్నారని తెలిపారు. సెంట్రల్ పోలీసులు ఎవరూ లోకల్ పోలీసులను సంప్రదించకుండా నేరుగా ఎవరికీ ఫోన్ చేయరు. సీబీఐ, సెంట్రల్ ఎన్ఫోర్స్ మెంట్ ఏజెన్సీస్ పేరుతో ఫోన్ కాల్స్ వస్తే అప్రమత్తగా ఉండాలని , డ్రగ్స్ పేరుతో భయపెట్టి నగదు బదిలీ చేయాలని బెదిరిస్తే ఎవరూ స్పందించ కూడదు. అలాగే ఓటీపీలు కూడ చెప్పకూడదు. అనుమానిత ఫోన్ కాల్స్ వస్తే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని తెలిపి, లోకల్ పోలీసులను సంప్రదించాలన్నారు.. గుర్తు తెలియని నెంబర్ ల ద్వారా, ఏ పి కె పేర్లతో వచ్చే యాప్ లను ఓపెన్ చేయవద్దన్నారు. సైబర్ నేరాల కట్టడికి అప్రమత్తత, అవగాహనే ఆయుధం అని తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..



# వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు ముస్తాబైన మట్టపల్లి శ్రీ మీనరసింహస్వామి దేవాలయం

*మఠంపల్లి. జనవరి 08 (ప్రభాతవార్త):*

పవిత్ర కృష్ణా నది తీరాన భక్తులుకోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ముస్తాబయింది నేటి నుండి రెండు రోజులపాటు కన్నుల పండుగ జరగనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ఆలయ పాలకవర్గం వారు ఈ నెల 9 గురువారం ఉదయం 6 గంటలకు మంగళ వాయిద్యం వేదమంత్ర పఠనంతో ఉత్సవాలను శాస్త్రోక్తంగా ప్రారంభించనున్నారు వేద పండితులు ఈనెల 10వ తేదీ శుక్రవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉదయం ఆలయంలో ప్రతః కాలార్చన శ్రీ స్వామివారికి సుప్రభాత సేవ స్వామికి అభిషేకం ప్రబోధ నివేదన మంత్రపుష్ప నీరాజనములు అనంతరం శ్రీ స్వామివారి వైకుంఠ ద్వార దర్శనం భక్తులకు కల్పించనున్నారు అనంతరం వేదమంత్ర పఠనంతో కొరారి ప్రవేశం తదితర కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు స్వామివారు వైకుంఠ ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వనున్న సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో మట్టపల్లి కి చేరుకొని స్వామివారిని దర్శించుకుని తరించనున్నారు రానున్న భక్తులకు మంచినీటి సౌకర్యం క్యూ లైన్లు ఏర్పాటు అల్పాహారం ఏర్పాట్లు చేయనున్నారు ఆలయ పాలకవర్గం వారు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ కులాలకు చెందిన అన్నదాన సత్రాలలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు సత్రాల నిర్వాహకులు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు హుజూర్నగర్ కోదాడ ప్రాంతాల నుండి ఆర్టీసీ వారు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చే భక్తులకు దాచేపల్లి పిడుగురాళ్ల నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వారు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు విజయకుమార్ ఆలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ మాట్లాడుతూ ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకునేందుకు రానున్న సందర్భంగా వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు



# సిసిరోడ్డు పనులు ప్రారంభం

*హుజూర్ నగర్ రూరల్, జనవరి 08, (ప్రభాతవార్త):*



హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో రూ5 లక్షల తో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ లు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో ఉన్న రోడ్ల, డ్రైనేజీలు , ఇతర సమస్యలు పరిష్కరించనున్నట్లు చెప్పారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని , సకాలంలో పూర్తి చేయాలని అన్నారు . మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యరగాని బిక్షం, గడ్డం నాగయ్య, వై ఎంకన్న, యరగని నరసింహారావు ,సురభి గురవయ్య ,గోపి ,వీరబాబు ,మట్టపల్లి ,వీరబాబు, శేఖర్ ,రాగం లింగయ్య ,సోమగాని నాగరాజు ,యరగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

# కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు

*హుజూర్ నగర్ రూరల్, జనవరి 08, (ప్రభాతవార్త):*



హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్స వాల్లో భాగంగా బుధవారం సుప్రభాత సేవ, ఆరాధన, మంజలి ఉత్సవం, గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకములు, అష్టోత్తర శతనామావళి తదితర నిత్యపూజలు సంప్రదాయ రీతిలో జరిపారు. అనంతరం స్వామి అమ్మ వార్లకు , ఆల్వార్లకు, మంగళాశాసనములు , ఆండాళ్అమ్మవారికి ఇరవై నాలగవ పాశురం విన్నవించారు . అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్ , ధర్మకర్తలు,ఈవో ఎంపీ లక్ష్మణ్ రావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారాచార్యులు, భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే కటిన చర్యలే

*.చింతలపాలెం ( ప్రభాత వార్త) జనవరి 8:*

అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే కటిన చర్యలు తప్పవని ఎస్సై అంతిరెడ్డి అన్నారు..బుధవారం చింతలపాలెం గ్రామానికి చెందిన లాలాసాహెబ్ అనే వ్యక్తి టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై రెండు క్వింటాల రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయడంతో అట్టిరేషన్ బియ్యాన్ని చింతలపాలెం గ్రామంలో పట్టుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు ..ఆ వ్యక్తి రేషన్ కార్డ్ లబ్ధిదారుల నుండి కొనుగోలు చేసిన బియ్యాన్ని శోభనాద్రి గూడెం వద్ద గల కోళ్ల ఫారం లోకి సరఫరా చేస్తున్నాడని, తెలిపదన్నారు. కోళ్ల ఫారం యజమానులు పేర్లు మిరియాల రమేష్, షేక్ జాన్ సైదా అని తెలిపినాడు లాలాసాహెబ్ చెప్పిన ప్రకారం శోభనాద్రి కూడా కోళ్ల ఫారం వద్దకి వెళ్లి చూడగా అక్కడ సుమారు పది క్వింటాల రేషన్ బియ్యం నిల్వ ఉన్నాయన్నారు. కోళ్ల ఫారంలో నిలువ ఉన్న బియ్యాన్ని కూడా స్వాధీనం చేసుకొని సివిల్ సప్లై ఆర్ఐ ద్వారా దరఖాస్తు తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# పుట్ పాత్ లపై ఆక్రమణలు తొలగించాలి

**మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి**

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 8, (ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారికి ఇరువైపులా నిర్మించిన పుట్ పాత్ లపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను సంబంధిత షాపుల యజమానులు వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు. ప్రధాన రహదారిలో ప్రజలు ఇరువైపులా నడిచేందుకు ఏర్పాటుచేసిన పుట్ పాత్ లన్నీ డబ్బా కొట్లు, పండ్ల షాపులు టిఫిన్ సెంటర్లు అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకొని నడుపుతున్నారని తెలిపారు పుట్ పాత్ లు ఆక్రమించడం వల్ల డ్రైనేజీలు, మ్యాన్ హోల్స్ మొత్తం మూసుకుపోయి చిన్న వర్షం వచ్చినా నీళ్లు రోడ్లపై నిలిచిపోయి, కొన్ని షాపులలో ఇళ్లలోకి వచ్చి ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు. పుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన అన్ని ఆక్రమణలు వెంటనే స్వచ్ఛందంగా తొలగించాలని తెలిపారు. లేనియెడల మున్సిపాలిటీ సిబ్బంది చేత తొలగించడం జరుగుతుందని పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.

# సీసీ డ్రైనేజీ నిర్మాణపు పనులు ప్రారంభం

*హుజూర్ నగర్ రూరల్, జనవరి08, (ప్రభాతవార్త:*

హుజూర్ నగర్ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. బుధవారం లక్కవరం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ5 లక్షల తో చేపట్టిన సిసి డ్రైనేజ్ నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చవగాని సైదులు గౌడ్ , మాజీ సర్పంచ్ చామకూరి గురుపాదం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో చామకూరి మధు, మాజీ వార్డ్ మెంబర్ మేరిగ రామయ్య, కొత్తపల్లి జార్జి, రణపంగు సీతయ్య, కస్తాల శాంతయ్య, కీత చందర్ రావు, కొత్త నాగరాజు, దుగ్గి వెంకటేశ్వర్లు,కారింగుల శివ తదితరులు పాల్గొన్నారు.



# స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించుకోవాలి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 8 ప్రభాతవార్త

స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించుకోవాలని, ఆటలతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కోసం క్రీడా పోటీలు దోహదపడుతాయని చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. నారాయణపురంలో ప్రీమియర్ లీగ్ సీజన్-4 క్రికెట్ టోర్నమెంట్స్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఉరుకులు, పరుగులు జీవితంలో ఆటలు భాగం కావాలన్నారు. ఆటలతో పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని, ప్రతి క్రీడాకారుడు క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నర్సింహా, మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలక్రిష్ణ, ఏపూరి సతీష్, మాజీ ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, వాంకుడోతు బుజ్జి, వీరమల్ల భానుమతి వెంకటేశం, కరంటోతు భిక్షపతి నాయక్, నోముల మాధవరెడ్డి, మన్నె నర్సిరెడ్డి, మునగాల రమణారెడ్డి, దోనూరి జైపాల్‌రెడ్డి,



రాచకొండ రమేష్‌బాబు, కొన్‌రెడ్డి నర్సింహా, బానోతు కిషన్, ఉప్పల కృష్ణ, ముద్దంగుల శ్రీను, జక్కిడి చంద్రారెడ్డి, ఎస్‌కె.షబ్బీర్ అలీ, వెనుముల శంకర్‌రెడ్డి, గుత్తా శేఖర్‌రెడ్డి, చుక్క స్వామి, జక్కలి విక్రమ్, నాతి లక్ష్మణ్, పానుగోతు బాలు నాయక్, కరంటోతు రమేష్, చిలువేరు అంజయ్య, ఎస్‌ఎన్‌పిఎల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల నాగరాజు, ఆర్గనైజర్ కొండ శ్రీకాంత్, వీడెం సాయికుమార్, మిర్యాల శ్రీహరి, పల్లె ఆనంద్, పెద్దగోని రాజు, కొండ నవీన్, రాసమల్ల సంపత్, సికిలమెంట్ల శివ, కొప్పు రామకృష్ణ, ఈసం బన్నీ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 8 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని నిరసిస్తూ బిజెవైఎం ఆధ్వర్యంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ భౌతిక దాడులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉంటుందని, ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనగోని దేవేందర్ యాదవ్, భాస్కర నరిసింహా, దాసోజు వెంకటాచారి, వంగరి రఘు, నందగిరి జగత్, గడ్డం స్వామి, జక్కర్తి భిక్షపతి, ఉప్కాగుల గిరిబాబు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, ఎలిజాల శ్రీను, ఆత్కూరి రాములు, కొర్ర నరేందర్, బూస శ్రీనివాస్, కట్కూరి వెంకటేశం, బద్దం యాదయ్య, ఆత్కూరి యాదగిరి, ఇంద్రసేనారెడ్డి, గుండా మల్లేశం, నవీన్‌చారి, శ్రీకాంత్, చక్రి, సురేందర్, శంకర్, హతీరాం, మంజునాథ్, కోగూరు శ్రావణ్‌కుమార్, నాగరాజు, వీరమల్ల శ్రీను, ఉప్పల నరేష్, బోడ శివ, జగన్, రాజు, సాయిరాం, బద్దం కిరణ్, వెంకటేశం తదితరులున్నారు.

# ప్రభుత్వ లక్ష్యకనుగుణంగా పనిచేయాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

పంచాయతీల సత్వర, సమగ్రాభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వ ప్రాధామ్యాలను గుర్తించి నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారి మైనేని రాఘవరావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో త్రిపురారం నిడమనూరు మండలాలకు సంబంధించిన పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆస్తి పన్నుల వసూల్లో నిర్ణీత సమయంలో నూరు శాతం లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు, ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించడంతోపాటు, లేబర్ రిపోర్టులో క్రమే పీ పెంచాలని, నిర్దిష్టమైన పనిగంటలు, కొలతలతో కూలీలకు గరిష్ట వేతనం పొందేలా చూడాలన్నారు. వన నర్సరీలలో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యమైన మొక్కల పెంపకాన్ని చేపట్టాలన్నారు. ఆస్తి పన్నుల వసూళ్లపై ప్రత్యేక కార్యాచరణతో పనిచేసు ఎప్పటికప్పుడుకి వసూళ్లను సమీక్షించుకోవాలన్నారు. పంచాయతీలో అన్ని అనుమతులు ఆన్ లైన్ లోనే ఇవ్వాలని పారదర్శకంగా పంచాయతీ రికార్డులను నిర్వహించాలన్నారు. గ్రామపంచాయతీలో ట్రాక్టర్ల రిపేర్ కు అవసరమైన ప్రతిపాదనలు పంపాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా స్థానికంగానే అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికై పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# కేతావత్ శంకర్ నాయక్ కు ఎమ్మెల్సీ ఇవ్వాలి

:వేములపల్లి, జనవరి 08 ప్రభాతవార్త

గిరిజన బిడ్డ, కాంగ్రెస్ పార్టీ ప్రీతీ పాత్రుడు పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలు గా పార్టీ పటిష్టత కోసం పార్టీనే నమ్ముకొని సుదీర్ఘ కాలంగా ముందుండి పార్టీ అభివృద్ధికి,, మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయా రాగ్యా నాయక్ తరువాత, పార్టీ కోసం అంతగా పనిచేసిన నాయకుడు మన నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్.ఆయనకు అయన పార్టీ కోసం చేసిన కృషి ని గుర్తించి ఈ సారి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని, ఇప్పటికే జిల్లాకు రెండు పర్యాయాలు డిసిసి అధ్యక్షుడిగా పనిచేసారని. ఈసారి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని, అందుకు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ మార్ రెడ్డి లు అందుకు సహకరించాలని, వేములపల్లి మండలం మాలి కంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరినట్లు తెలిపారు.

# మాడుగులపల్లి లో " ప్రత్యేక పశువైద్య శిభిరం " ఏర్పాటు :


:మాడుగులపల్లి, జనవరి 08 ప్రభాత వార్త.



మాడుగులపల్లి మండలంలో, పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో, పాడి, పశువులకు, తలపెట్టిన ప్రత్యేక పశువైద్య శిభిరం లో 80 పశువులకు, గర్భకోశచికిత్స లు నిర్వహించినట్లు, రైతుల పాడి, పశువుల పెంపకం పై, వాటి యాజమాన్య పద్ధతుల పైన, అవగాహన కల్పించినట్లు , అందులో భాగంగా సుమారు 30 దూడలకు నట్టల నివారణకు మందులను పంపిణి చేసినట్లు, మాడుగులపల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పశువైద్య అధికారులు డా, సాయి రామ్, డా, మేగ్యా నాయక్, డా, విక్రమ్ రెడ్డి, డా, యశ్వంత్ పశువవైద్య సహాయకులు శ్రీలత, జమున, రవి, శోభన్ రెడ్డి రైతులు మొదలగువారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెనూ ను అమలు చేయాలి

త్రిపురారం. ప్రభాతవార్త:



ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలతో పాటు, ప్రభుత్వ పాఠశాలలో ని మధ్యాహ్న భోజన పథకంలో నిర్ణీత ప్రభుత్వ మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని మండల ప్రత్యేక అధికారి వి. లీల అన్నారు. మండల ప్రత్యేక అధికారిగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె వివిధ సంక్షేమ వసతి గృహాలతో పాటు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ ఆదర్శ పాఠశాల, ఎస్టీ మినీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అన్ని సంక్షేమ వసతి గృహాల్లో కామన్ మెనూ అమలు చేయాలని, వంటగదితో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి, నాణ్యమైన బియ్యము కూరగాయలను సరుకులను వినియోగించుకొని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహనకు ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ భోజన నాణ్యతను పరిశీలించాలన్నారు. విద్యార్థుల మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, ఫ్యాన్ అని ఏర్పాటు చేస్తూ విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధను కనబరచాలని, శుద్ధమైన తాగునీటిని అందించాలని, బియ్యాన్ని శుభ్రంగా కడిగిన అనంతరమే వంటకు వినియోగించాలని, వసతి గృహాల్లో మెనూ చార్ట్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్, కేజీబీవీ ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, మినీ గురుకుల ప్రిన్సిపాల్ వై. భారతి తదితరులున్నారు.

# విజ్ఞానదాయకంగా తపస్ క్యాలెండర్ :

రాజాపేట, జనవరి 8 ప్రభాతవార్త



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ని రాజపేట మండల కేంద్రం ఎంఆర్సి లో మంగళవారం మండల విద్యాధికారి చందా రమేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా చందా రమేష్ మాట్లాడుతూ తపస్ క్యాలెండర్ విజ్ఞానదాయకంగా రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుడుకు జానయ్య, ,ప్రధాన కార్యదర్శి పున్న సత్యానంద్ ,జిల్లా బాధ్యులు పలుగుల రాజు, తమ్మలి శ్రీహరి, కటకం నాందేవ్, తపస్ సభ్యులు వెంకటేశ్వర్లు, నారాయణ, బాలరాజు ,క్రాంతి,రామలింగ చారి, శ్రావణి, శ్రీలత పాల్గొన్నారు. అనంతరం పలు పాఠశాలలకు తపస్ క్యాలెండర్లను పంపిణీ చేశారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య క్యాలండర్ ఆవిష్కరణ చేసిన కాంగ్రెస్

రాజాపేట, జనవరి 8 ప్రభాతవార్త

పభుత్వ విప్ ఆలేరు యం.యల్.ఏ.బీర్ల ఐలయ్య 2025 సం. క్యాలండర్ మంగళవారం రఘునాథపురం గ్రామ కాంగ్రేస్ పార్టీ కార్యాలయం వద్ద ఆవిష్కరణ చేసి గ్రామంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. రఘునాథపురం గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్ తాజమాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య తాజమాజి సర్పంచ్ గడిపెల్లి శ్రవణ్ కుమార్ చల్లురు చిన్న పోచయ్య దొంకేన భాస్కర్ కటకం గణేష్ సంపత్ కటకం శివ బింగి నరేందర్ట్ పాముల సిద్దిరములు ఆడేపు సత్యనారాయణ బల్ల మురళీ బొమ్మ నరేష్ శెట్టి రవి రచ్చ నర్సింహులు ఏంగల్దస్ సిద్దులు ఎంగేల్దస్ యాదగిరి యెలిగేటి ఆంజనేయులు ఎలిగేటి మధు బిదేన చింటూ బిదేన శ్రీధర్ సిద్దలు ఉదయ్ ౨ కిరణ్ అశోక్ తమ్మలి అశోక్ నాగరాజు సిద్దులు నారాయణా నర్సింలు బాను పవన్ పాల్గొన్నారు.

# గత ఏడాది కంటే ఉత్తీర్ణత శాతాన్ని మరింత పెంచాలి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 8 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురంలోని ప్రభుత్వ ఇంటర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారిణి సి.రమణి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాతేశ్వరీతో కలిసి అధ్యాపకులు, విద్యాంస్థలతో సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో చదువుకోవాలన్నారు.

# పేదింటి ఆడపడుచులకు వరం కల్యాణ లక్ష్మి పథకం

త్రిపురారం. ప్రభాతవార్త:



పేదింటి ఆడపడుచులకు పెళ్లి కానుకగా అందించే కళ్యాణ లక్ష్మి పథకం వారికి వరం లాంటిదని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రైతు వేదికలో 72 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం తహసిల్దార్ గాజుల ప్రమీల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్దే ద్యే యంగా పనిచేస్తుందని, అందులో భాగంగానే అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ పథకంలో ఆర్థిక సహాయం పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆర్థిక సాయం పెంపు ఆలస్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బు సిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, దానా వత్ భాస్కర్ నాయక్, సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అవి రేండ్ల మట్టయ్య, అనుముల వెంకట్ రెడ్డి, మార్తి భారత్ రెడ్డి, చిలుముల శీను, అంబటి సోమయ్య, వెంకట్రాం నాయక్, పద్మ, మాద ధనలక్ష్మి, బాలకృష్ణ తదితరులున్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ.

త్రిపురారం. ప్రభాతవార్త:

నల్గొండ లోక్ సభ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు బిట్టు అంజి సోదరుడు బిట్టు జానకి రాములు భార్య కళావతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మండలంలోని మర్రిగూడెం గ్రామంలో బుధవారం బాది త కుటుంబాన్ని సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీ ర్ రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులు ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు.



# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

ఏ ఐ కేఎంఎస్ జాతీయ కమిటీ పిలుపుమేరకు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించాలని 43 రోజుల నుండి నిరాహార దీక్ష చేస్తున్న జగత్ సింగ్ దళేవాల్ ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తున్నది. అతనికి ఏ హాని జరిగినా కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రైతాంగ ఉద్యమం సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలు నేటికి నెరవేరలేదు. దొడ్డి దారిన నల్ల చట్టాలను మళ్ళీ కేంద్ర



ప్రభుత్వం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుంది. ఇది రైతు వ్యతిరేక చర్య. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆ రైతు సంఘాలు ఆందోళనలను తీవ్రతరం చేశాయ. రైతులకు మద్దతు ధర చట్టాన్ని అమలు చేసే అంతవరకు పోరాడుతామని అన్నారు. రైతు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

తిరుమలగిరి జనవరి 8 ప్రభాతవార్త.

తిరుమలగిరిమండల పరిధిలోని మామిడాల వెలిశాలగ్రామపంచాయతీలలో అంగన్వాడి, గ్రామపంచాయతీ బవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు గ్రామపంచాయతీలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు, గత బి ఆర్ ఎస్ పాలనలో అన్ని గ్రామాలన్నీ నిరుపయోగంగా ఉండి ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు కనీసం గ్రామాలకు ప్రజలు వెళ్లడానికి రోడ్డు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే తుంగతుర్తి నియోజకవర్గంలో సుమారుగా 200 కోట్లతో అన్ని గ్రామాలకు రోడ్లు సాగు తాగునీరు పాఠశాల భవనాలు మంచినీటి



ట్యాంకులు నిర్మించామని అని చెప్పారు తిరుమలగిరి మండలంలో అన్ని గిరిజన తండాలకు బిటి రోడ్లను నిర్మించామని ఆయన చెప్పారు తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని అని చెప్పారు అలాగే గ్రామాలలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడానికి కృషి చేస్తానని అని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ హరిప్రసాద్ ఎంపీడీవో లాజర్ డి ఈ బాబురావు అంగన్వాడి సూపర్వైజర్లు ఎండి కైరునిస కందుకూరి మంగ మ్మమండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ జుమిలాల్ నాయక్ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ వీరేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు గజ్జి లింగయ్య , ఖమ్మం సతీష్ వేణు రావు అంబేద్కర్ యాకయ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా రెండవసారి తిరుమల ప్రగడ అనురాధ ఎన్నిక

తుంగతుర్తి జనవరి 8 ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన తిరుమల ప్రగడ అనురాధ రెండోసారి ఎన్నిక`యార్యు. బుధవారం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అలక లాంబ జి ఆదేశానుసారం ప్రస్తుత మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా విధులు నిర్వహిస్తున్న తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావుకు రెండోసారి జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు మొగిలి ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె ఎంపిక పట్ల రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్. టిపిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్. పాటు పలు మండలాల అధ్యక్షులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి దామోదర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ కు ఎమ్మెల్యే మందుల సామేలుకు టీపీసీసీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు

# రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న అసిస్టెంట్ ఎస్పీ

భువనగిరి రూరల్ జనవరి 8 ప్రభాతవార్త:



భువనగిరి అసిస్టెంట్ ఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కంకణాల రాహుల్ రెడ్డి బుధవారం పట్టణ పరిధిలోని రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తోటకూరి వెంకటేశ్ యాదవ్ స్వాగతం పలికి శాలువాతో సత్కరిం చారు. అమ్మవారి దీవెనలతో జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రూరల్ ఎస్ హెచ్ఓ సంతోష్ కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

# వైద్యులు సేవా భావంతో వైద్య సేవలను అందించాలి

## జిల్లా వైద్యాధికారి మనోహర్..



వలిగొండ జనవరి 8 ప్రభాతవార్త :

వైద్యులు సేవా భావంతో రోగులకు వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్యాధికారి మనోహర్ అన్నారు.బుధవారం మండలంలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకొని రికార్డులను తోపాటు ఫార్మసీలో మందుల నిల్వలను పరిశీలించి అన్నిరకాల వ్యాధులకు సరిపడ మందులను స్టాక్ చేసి ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రసిద్ధ,ఉమా మహేశ్వరి,సిబ్బంది ప్రవీణ్ రెడ్డి,సత్తయ్య,రమేష్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు

# విజేతలకు బహుమతుల ప్రధానం

గుండాల జనవరి 8 ప్రభాతవార్త :

మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఆలేరు నియోజకవర్గంలో ఆరు ట్ల కమలాదేవి రాంచంద్రారెడ్డి స్మారక నిర్వహించిన క్రీడా పోటీల్లో వాలీబాల్ విభాగంలో బాలికల విభాగంలో ప్రథమ,బాలుర విభాగంలో సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థాయి కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు విజేత లైన విద్యార్థులను అభినందించారు.



# వృద్ధాశ్రమాలలో స్నేహపూర్వక సేవలు అందించాలి

## జిల్లా న్యాయ సేవ కార్యదర్శి మాధవిలత

భువనగిరి రూరల్ జనవరి 8 ప్రభాతవార్త



:జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి మాధవిలత బుధవారం మండల పరిధిలోని చీమలకొండూరు షిర్డీ సాయి వయోవృద్ధుల ఆశ్రమం, బొమ్మలరామారం లోని గ్రేట్ ఇండియా కమిషన్ బాల, బాలికల సంరక్షణ కేంద్రం , తుర్కపల్లి లోని ఆధరణ బాలల సంరక్షణ కేంద్రం సందర్శించి హోమ్స్ పటిష్ట నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలకై తగు సూచనలు చేసి జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ రూపొందించిన బాలలకు స్నేహ పూర్వకంగా అందించాల్సిన న్యాయ సేవల పథకం క్రింద ఏర్పాటు చేసిన యూనిట్ పరిచయం, విధి విధానాలు, బాల బాలికలకు అందించవలసిన న్యాయ సేవల అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. జైపాల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. శంకర్, హోమ్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐల య్య

మోటకొండూర్ ప్రభాత వార్త

జనవరి 8 మండల పరిధిలోని తెర్యాల గ్రామానికి చెందిన చామల రాంరెడ్డి ఆకస్మిక మరణం అత్యంత బాధాకరం అని, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన బుధవారం ఆకస్మికంగా గుండెపోటు తో మృతి చెందిన రాంరెడ్డి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తేర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆరుట్ల దంపతుల జీవితం స్ఫూర్తిదాయకం

ఆలేరు జనవరి 8 ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆలేరు ప్రాంతం నుంచి ఆరుట్ల దంపతుల చూపించిన తెగువ నేటితరానికి ఎంతో స్ఫూర్తిని కలిగిస్తుందని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. బుధవారం ఆలేరు పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో మూడు రోజుల పాటు వలు క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. విద్యార్థులతో సాంస్క ృతి కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని అధ్యయనం చేస్తూ ముందుకు సాగాలన్నారు. ఆరుట్ల వారుసులుగా కోడలు సుశీలదేవి, మనుమలు శ్రీకాంత్రెడ్డి, ప్రశాంత్రెడ్డి మనుమరాలు మమత కొనసాగిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. భూమి కోసం, భక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అనేక పోటాలు చేశారన్నారు. దోపిడి వ్యవస్థను అంతం చేసేందుకు సాయుధ పోరాటాన్ని ఎంచుకొని ఆలేరు ప్రాంతానికి పేరు తెచ్చి పెట్టారని పేర్కొన్నారు. ఈకార్యక్రమలో హెడ్ మాస్టర్ దాసరి మంజుల, మున్సి వల్ చైర్మన్ వస్సు రి శంకరయ్య, ఎంఈఓ లక్ష్మి. క్రీడా కోకన్వీనర్లు గండసంతల మధుసుదన్, వూల నాగయ్య, ఉపాధ్యాయులు పోరెడ్డి రంగయ్య,నాయకులు పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, దయ్యాల సంపత్, పత్తి వెంకటేష్, అంగడి ఆంజనేయులు, పాండు, అభినష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళ సాధికారతే ప్రభుత్వ లక్ష్యం సోలార్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు

## టెండర్ల ఖరారు చర్యలు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

.మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కొ సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖలతో ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా భూమి సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధనతో పాటు ఆర్థికాభివృద్ధికి అవకాశాలు కల్పించాలని తెలిపారు. నూతన విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. పెద్ద మొత్తంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్న క్రమంలో వారు వివిధ రకాల వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మహిళా



సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ నెల 20వ తేదీ వరకు కనీసం ప్రతి జిల్లాలో 150 ఎకరాలు గుర్తించి నివేదికలు అందించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ, రెడ్కో ద్వారా త్వరలో టెండర్లు పూర్తి చేసి ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు త్వరితగతిన పూర్తి చేయు విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 వేల ఎకరాలు సేకరించాల్సి ఉందని తెలిపారు. దేవాదాయ, అటవీశాఖ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని సూచించారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చిన భూములు నిరుపయోగంగా ఉంటే వినియోగించి వారికి ఆర్థిక సహకారం అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. నిర్దేశించిన గడువులోగా 150 ఎకరాలను గుర్తించి నివేదికలు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ వివి అప్పారావు, డియఫ్ఓ సతీష్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ ఫ్రాంక్లిన్, డిటిడిఓ శంకర్, ఎఓ సుదర్శన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# ఐదవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



202526 విద్యా సంవత్సరానికి గాను గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి గాను దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకునేందుకు ఫిబ్రవరి 1 తుది గడువు అని పేర్కొన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన బోధన జరుగుతున్నందున అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా 6 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు కూడా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఉంటుందన్నారు. అదేవిధంగా రుక్మాపూర్ సైనిక పాఠశాలలో, మల్కాజిగిరి ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఖమ్మం, పరిగి సిఓఈ లో 8వ తరగతిలో ప్రవేశానికి, గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈ లలో 9వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫారాలకు కులం, ఆదాయం, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్స్, పాస్ ఫోటో జత చేసి దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# విద్యార్థులు శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:



ప్రపంచంలోని పోటీ తత్వాన్ని అలవర్చుకొని, అందుకనుగుణంగా విద్యార్థులు విద్యతోపాటు శాస్త్ర, సాంకేతిక రంగాలలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని నూతన ఆవిష్కరణలతో తమ మేధస్సును పెంపొందించుకోవాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆల్ఫా ఉన్నత పాఠశాలలో ఈనెల 8 నుండి 10 వరకు నిర్వహించనున్న కల్పాంగ్25 రోబోటిక్ వర్క్ షాప్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం సరికొత్త ఆవిష్కరణలకు చక్కనివేదికగా నూతన ఆలోచన విధానాలతో అందుబాటులో ఉన్న ఆధుని క, సాంకేతికతను వినియోగించుకొని విద్యార్థులను శాస్త్ర, సాంకేతిక రంగాల వైపు మళ్లెం చేందుకు వారిలో వివిధ రంగాల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో



దోహదపడతాయన్నారు. వివిధ రంగాల్లో పలు ప్రాజెక్టుల రూపకర్తల స్ఫూర్తితో విద్యార్థులు విద్యతోపాటు తమ అభిరుచులకు అనుగుణంగా వివిధ రంగాల్లో రాణించాలని, అందుకు తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల కరస్పాండెంట్ స్వాతి మున్నీసా బేగం ఆధ్వర్యంలో ని యాజమాన్యం అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఎ.సలీం మాట్లాడుతూ విద్యార్థుల అభిరుచి, ఆలోచన విధానాలకనుగుణంగా దక్షిణాది రాష్ట్రాల్లోనే ప్రప్రదంగా ఇలాంటి వర్క్ షాప్ లు నిర్వహించడం చాలా అరుదైన విషయమన్నారు. ఈ వర్క్ షాప్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈనెల 31 ఫిబ్రవరి 1, 2 తేదీల్లో గోవాలో నిర్వహించే వర్క్ షాప్ లో తమ ప్రతిభను ప్రదర్శించనున్న ట్లు తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీల, నాయకులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ ఎస్. శ్రీనివాస్

నేరేడుచర్ల, జనవరి ప్రభాతవార్త8

రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, లేదంటే వారి వలలో పడి మోసపోయే ప్రమాదం ఉందని జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ అన్నారు. బుధవారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్, డ్రగ్స్, నిర్మూలనకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ. మీ బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డు, వివరాలను ఇతరులకు తెలపవద్దని అన్నారు. ప్రతి రోజు ఫోన్లలో ఏదో ఒక రకంగా మోసం చేయడం కోసం సైబర్ నేరగాళ్లు ఏదో ఒకటి ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దని, మెసేజ్ ల రూపంలో వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు. పేస్ బుక్, ట్విట్టర్లు, ఇన్స్టాగ్రాంలలో మీ కుటుంబ సభ్యులకు సంబంధించిన ఫోటోల ను ఉంచకూడదన్నారు. ఏదైన సైబర్ మోసానికి గురి అవుతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఏవరైన వేదిప్పులకు గురి చేస్తే వెంటనే 100కి సమాచారం అందించాలని సూచించారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దన్నారు. గంజాయి, మత్తుమందులకు సంబంధించిన మాచారం ఎవరికైనా తెలిస్తే పోలీస్లలకు సమాచారం అందించాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దన్నారు. ఈ కార్యక్యంలో హుజూర్ నగర్ సీఐ చరమందరాజు, నేరేడుచర్ల ఎస్సై రవిందర్ నాయక్, కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ వెంకటరమణ, అద్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# శ్రీవెంకటేశ్వరుని ఘనంగా మంగళ హారతుల ఉత్సవం

మేళ్లచెరువు జనవరి 8 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా మహిళ భక్తులచే మంగళ హారతుల ఉత్స వం అత్యంత ఘనంగా జరిగింది. వందలాది మంది మహిళ భక్తులు తమ తమ ఇండ్ల వద్ద నుంచి బియ్య ం పిండి, బెల్లం, నెయ్యితో ప్రమిదలు తయారుచేసి ప్లేట్లో 9 ప్రమిదలు ఏర్పాటు చేసి అట్టి ప్రమిదలు వెలిగించి స్వామివారికి, అమ్మవార్లకు భక్తి శ్రద్ధలతో ధనుర్మాస మంగళ హారతులు సమర్పించారు. 24వ తిరుప్పావై పాశుర పఠనములు, పారాయణములు, అభిషేకములు, హారతులు, అనేక కార్యక్రమాలు కను ్నల పండువగా జరిగాయి. స్థానిక శ్రీరామ మందిరంలో, శ్రీనగర్ కాల నీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వా మి ఆలయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీ భూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, రామాపురంలో వేంచేసియున్న రామాలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెళ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, తరుణ్దత్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యులు, తిరునగరు వెంకటకేశవాచార్యుల ు, శ్రీనివాసాచార్యులు, లక్ష్మీనర్సింహాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలం, మారేపల్లి పవన్కుమారాచార్యులు, చీమలకొండ నాగవర ప్రసాదశాస్త్రితోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.